## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:114 | బుధవారం నవంబర్ 19 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## నాడు చైనాకు అడ్డంగా 118 మేరు పర్వతాలు..

- చైనా చేసిన వెన్నుపోటు యుద్ధంలో మరణించిన భారతీయ సైనికుల కోసం ఆమె గుండెలోతుల్లో నుంచి పాడిన పాట అది.
- వాస్తవానికి ఆ సమయానికి యుద్ధంలో ఏ సైనికుల కోసం ఆమె పాడిందో.. వారిలోని కొందరి వీరగాథలు బాహ్య ప్రపంచానికి తెలియకుండానే 16,000 అడుగుల ఎత్తున మంచు కింద సమాధి అయి మౌనంగా ఉన్నాయి.



అది 1963 జనవరి 27.. దిల్లీలోని నేషనల్ స్టేడియంలో 'ఏ మేరీ వతన్‌కే లోగో' అంటూ లతా మంగేష్కర్ ఆర్ద్రత నిండిన స్వరంతో.. పాడిన పాట విని అక్కడ ఉన్న ప్రతీఒక్కరి కళ్లూ చెమర్చాయి. యుద్ధం ముగిసిన తర్వాత 1963లో లద్దాఖ్‌లోని స్థానిక గొర్రెల కాపరి రజాంగ్ లా వద్ద యుద్ధ క్షేత్రానికి వెళ్లాడు. అక్కడి దృశ్యాలు చూసి అతడి రోమాలు నిక్కబొడుచుకొన్నాయి. మంచులో కూరుకుపోయిన దాదాపు 100 మందికి పైగా భారత జవాన్ల మృతదేహాలు.. వారి చేతుల్లో తుపాకులు, కత్తులు.

-పేజి 2లో ▶

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..!

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మా ను ఎన్‌కౌంటర్ చేశారు. నవంబరు 30లోపు హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం.

-పేజి 2లో ▶



## పత్తి కొనుగోలు సమస్యలపై కేంద్రం సానుకూలం

- రంగు మారిన, తేమ పత్తిని కొనాలని అభ్యర్థన
- కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూల స్పందన
- ఎల్1, ఎల్2, ఎల్3 మిల్లులు ఒకేసారి ప్రారంభించాలని విజ్ఞప్తి
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభం: మంత్రి
- వ్యవసాయ సహాయకులు స్లాట్ బుకింగ్‌కు సహకరించాలి



2 లో

# హిడ్మా మృతి, 28 మంది అరెస్టు





**అమరావతి ప్రతినిధి, నవంబర్ 18 (సదా మీకోసం) :** అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి అడవుల్లో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హిడ్మా మృతి చెందారు. లోతట్టు అటవీ ప్రాంతాల్లో మావోయిస్ట్ నేతలు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారంతో, భద్రతా బలగాలు పెద్ద ఎత్తున చేరుకుని కాల్పులు జరిపాయి. ఎక్స్ చేంజ్ ఆఫ్ ఫైర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఉదయం 6 గంటల నుంచి 7 గంటల సమయంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని, వారిలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఉన్నారని స్పష్టం చేశారు.



**అల్లూరి జిల్లా అడవుల్లో ఎదురుకాల్పులు**
**మృతుల్లో అగ్రనేత హిడ్మా, సతీమణి**
**మరో ఐదుగురు మావోయిస్టుల పలాయనం**
**విజయవాడ ఆటోనగర్‌లో కీలక తనిఖీలు**
**21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు సహా అరెస్టు**
**కేంద్ర కమిటీ కమాండర్ జ్యోతి చిక్కారు**
**మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ డైరీ ఆధారంగా ఆపరేషన్**
**ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ కు చెందిన మావోయిస్టులుగా గుర్తింపు**

### కీలక విషయాలు వెల్లడి

మారేడుమిల్లి అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేష్ చంద్రా లడ్డా వివరాలు వెల్లడిస్తూ, తెల్లవారుజామున 5 నుంచి 6 గంటల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని తెలిపారు. మృతుల్లో మావోయిస్టుల కీలక నేత హిడ్మా, అతని సతీమణి, మరొక నలుగురు మావోయిస్టులు ఉన్నారని తెలిపారు. మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించుకున్నారని చెప్పారు. మృతి చెందిన మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని గుర్తించామని, మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### విజయవాడలో 28 మంది అరెస్టు

మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ, విజయవాడ నగర శివారు కానూరు కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టుల కలకలం రేగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఆటోనగర్‌లో ఒక భవనాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్‌గా మార్చుకున్నట్లు సమాచారంతో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాలు, జిల్లా పోలీసుల తనిఖీలు కొనసాగాయి. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో మొత్తం 28 మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నట్టు సమాచారం.

-పేజి 2లో ▶

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోంది:



దిల్లీ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రితో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

2లో

## ధాన్యం నగదు 24 గంటల్లోనే జమ

- కొనుగోళ్లలో 30% పెరుగుదల, రూ. 560 కోట్లు చెల్లింపు
- దేశంలో తొలిసారి 24 గంటల్లో నగదు బదిలీ
- వాట్సాప్ ద్వారా అమ్మకపు షెడ్యూల్
- ఈ సీజన్‌లో 51 లక్షల టన్నుల లక్ష్యం
- తుఫాన్ ముందస్తు చర్యగా టార్పాలిన్లు



2 లో

## వైసీపీ నేతల భూకబ్జాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ

**మాజీ ఎమ్మెల్యే మద్దతుతో మోసపూరిత కౌలు అగ్రిమెంట్**
**వైసీపీ పాలనలో భూమికి అడ్డుకట్టలు..**
**దాడులు, అక్రమ కేసులు**
**న్యాయం చేయాలంటూ మంత్రి ఫారూక్, అబ్దుల్ అజీజ్‌కు విజ్ఞప్తి**

**కర్నూలు, పల్నాడు, శ్రీకాకుళం, బాపట్ల, నెల్లూరు జిల్లాల నుంచి అర్జీలు**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అక్రమ భూకబ్జాలు, దాడులు, రికార్డుల మార్పిడిపై బాధితులు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎం.డి. ఫారూక్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ లకు అర్జీలు సమర్పించారు.

-పేజి 2లో ▶

## పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

- ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి
- లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
- వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు



2లో

## తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం

తిరుమల: తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు.



2 లో

## పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 ఫలితాలు రద్దు.. తెలంగాణ హైకోర్టు ఆద్దేశం



హైదరాబాద్: పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఎంపిక జాబితాను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. 2015- 16లో నిర్వహించిన గ్రూప్-2లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు ఆదేశాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందని, పరిధిదాటి వ్యవహరించిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పునర్ మూల్యాంకనం చేసి అర్హుల జాబితా నిర్ణయించాలని, ఈ ప్రక్రియ 8 వారాల్లో ముగించాలని హైకోర్టు ఆదేశించింది.వైట్నర్, దిద్దుబాటు ఉన్న జవాబుపత్రాల మూల్యాంకనంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ట్యాంపరింగ్ జరిగినట్లు తెలిసినా.. మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని కోర్టు పేర్కొంది. సాంకేతిక కమిటీ సూచన ప్రకారం పునర్‌మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 2015లో టీజీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ జారీ చేసింది. 2016 నవంబర్‌లో రాతపరీక్షలు నిర్వహించింది. 2019లో గ్రూప్-2 నియామకాలు చేపట్టింది. దీనిపై పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక తీర్పు వెలువరించారు.

## నందిగామ వద్ద లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు



2లో

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.18)
జనసముద్రం న్యూస్
యాదగిరిగుట్టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించారు.డాక్టర్స్ హాస్పిటల్స్ సిబ్బంది రెగ్యులర్ గా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు.ఓపి రిజిస్టర్ చెక్ చేసి,సమయ పాలన పాటించి వచ్చే పేషెంట్లను సమయానికి వైద్యం అందించాలన్నారు.

# ఎల్కతుర్తి లో వాహనాలను తనిఖీ చేసిన ఏ ఎస్ ఐ ఉబేదుల్లా

## డ్రంక్ అండ్ డ్రైవింగ్లో పలువురికి అవగాహన వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు




## ఉంచుకోవాలి

ఎల్కతుర్తి నవంబర్ 18 (జనసముద్రం)
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్థానిక ఎస్ఐ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏ ఎస్ ఐ ఉబేదుల్లా ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధిస్తూ వాహనాదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఏఎస్ఐ మాట్లాడుతూ, వాహనాదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడపరాదని రాష్ డ్రైవింగ్ చేయరాదని మద్యం సేవించి వాహనాలను నడపరాదని త్రిబుల్ రైడింగ్ చేయరాదు వాహనాలకు సంబంధించిన ఆర్ సి లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ఎస్సై తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఏ ఎస్ఐ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనికిలలో ఏఎస్ఐ,స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నేతల భూకబ్జాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

**ప్రధాన ఫిర్యాదులు**
కర్నూలు జిల్లా (కల్లూరు): పునులూరు గ్రామానికి చెందిన అయ్యస్వామి.. వైసీపీ పాలనలో స్థానిక నాయకులు తమ భూమిని అక్రమంగా ఆక్రమించి, పంటలను ధ్వంసం చేసి, దాడులు జరిపి తప్పుడు కేసులు పెట్టారని ఫిర్యాదు చేశారు. రికార్డులు మార్చి భూమిని పూర్తిగా ఆక్రమించారని, 2024 నవంబర్‌లో మరోసారి కుటుంబ సభ్యులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టారని, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు.
కర్నూలు జిల్లా (వెల్దుర్తి): కోసానపల్లి గ్రామానికి చెందిన వెంకటరాము.. తమ వంశపారంపర్య భూమిని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఆమె మామ కంగాటి వెంకటరెడ్డి కలిసి మోసపూరిత అగ్రిమెంట్‌తో బలవంతంగా సంతకం చేయించి, అక్రమంగా స్వాధీనం చేసుకొని సాగు చేస్తున్నారని, వారికి పాస్‌బుక్ లేదా ప్రభుత్వ రికార్డు ఏదీ లేదని విజ్ఞప్తి చేశారు.
పల్నాడు జిల్లా (బొల్లాపల్లి): చక్రాయపాలెం గ్రామానికి చెందిన చంద్ర నాయక్.. గత వైసీపీ ప్రభుత్వంలో తమ పొలం చుట్టూ ఉన్న దారిని ఆపేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని తెలిపారు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా (జలదంకి): గట్టుపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్.. తన తండ్రి ఆధార్‌కు భూ రికార్డులలోని పొరపాటు వల్ల 5.35 ఎకరాల భూమి తప్పుగా లింక్ కావడంతో వాహనమిత్ర సహా ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని, భూమిని నోషనల్ ఖాతా నుండి తొలగించి పథకాలు అందజేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
మరికొన్ని సమస్యలు: డి. పట్టా భూములను ఆక్రమించడం, రికార్డుల్లో మార్పులు చేసి భూములు నమోదు చేసుకోవడం, ఎండోమెంట్ భూమిగా చూపించడం వల్ల రిజిస్ట్రేషన్ నిలిచిపోవడం, కుటుంబ సభ్యుల మధ్య భూ వివాదాలను పెద్ద కుమారుడు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, స్థానిక తహసీల్దార్ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోవడం వంటి సమస్యలపై కూడా ప్రజలు ఫిర్యాదు చేశారు.
దీనితో పాటు పలువురు పెన్షన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెజ్యూమ్‌లు, అనారోగ్య సమస్యలకు ఆర్థిక సహాయం కోసం అభ్యర్థనలు అందించారు. నేతలు అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పత్తి కొనుగోలు సమస్యలపై కేంద్రం సానుకూలం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల, మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో లేఖ ద్వారా సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్రం నిర్ణయం తీసుకొని, మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. దీంతో పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి.
అయితే, మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సీసీఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు ప్రధాన అంశాలపై కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. అవి- ఎల్1, ఎల్2, ఎల్3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12% నుండి 18% వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌ను అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ అంశాల ప్రాధాన్యతను వివరించి, రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశముందని మంత్రి వెల్లడించారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తామని, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.
సాగు, కొనుగోలు వివరాలు:
రాష్ట్రవ్యాప్తంగా 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 5.39 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ, ప్రతి కొనుగోలు కేంద్రానికి జిల్లా మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో 11 మార్కెట్ యార్డులు, 64 జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 19 జిన్నింగ్ మిల్లుల ద్వారా రూ. 56.59 కోట్ల విలువైన 72,240 క్వింటాళ్ల పత్తిని 2,793 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు.
అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా, అధిక తేమ శాతం, కొన్ని జిల్లాల్లో పత్తి తీతలు పూర్తిగా ప్రారంభం కాకపోవడం, కొంతమంది రైతులు మొదటి, రెండవ తీత పత్తిని కలిపి విక్రయించాలని ఎదురు చూస్తుండటంతో, అన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి స్థాయిలో జరుగాలంటే కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారు. పత్తి కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్‌లలో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేటప్పుడు గ్రామాలలో పనిచేసే వ్యవసాయ సహాయకులు (వీఏఏ) చొరవ తీసుకొని రైతులకు సహాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..!

మొదటి పేజీ తరువాయి

“2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం. అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే.. మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి.
గెరిల్లా దాడుల స్పెషలిస్ట్ హిడ్మా.. మకాం మారుస్తూ ఆంధ్రాలో చిక్కి..!
దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించారని గతంలో అమిత్ షా పేర్కొన్న సంగతి తెలిసిందే. హింసను, ఆయుధాలను వదిలేసి వారు లొంగిపోవాలని లేకపోతే మావోయిస్టుల అంతానికి ఆల్- అవుట్ ఆపరేషన్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మారేడుమిల్లి ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు.

# ధాన్యం నగదు 24 గంటల్లోనే జమ

మొదటి పేజీ తరువాయి

పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 32,793 మంది రైతుల ఖాతాల్లో రూ. 560 కోట్ల 48 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. ఈ కొనుగోలు గత సంవత్సరంతో పోల్చితే 30% అదనంగా పెరిగిందని, నిజాయితీగా, పారదర్శకంగా కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు.

**చెల్లింపులో రికార్డు**
ముఖమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు, దేశంలోనే తొలిసారిగా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షలు 24 గంటల్లోనే చెల్లించడం జరిగిందని, కొన్ని ఉదాహరణల్లో 5, 6 గంటల్లోనే నగదు బదిలీ అయినట్లు తెలిపారు.

**సాంకేతికత, లాజిస్టిక్స్**
రైతులు ధాన్యం అమ్మకాలు షెడ్యూల్ చేసుకోవడానికి వాట్సాప్ (73373, 59375) సేవలను తొలిసారిగా కల్పించామని, గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అల్పపీడన తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యగా 50 వేల టార్పాలిన్లను రైతు సహాయ కేంద్రాల్లో ఉచితంగా అందించామని చెప్పారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.
సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ ఎస్. ఢిల్లీ రావు పాల్గొన్నారు.

# నందిగామ వద్ద లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

మొదటి పేజీ తరువాయి



నందిగామ: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ సమీపంలోని అనాసాగరం వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొంది. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు చెందిన ప్రయాణికులుగా గుర్తించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలికి వెళ్లి క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు పంపించారు. బస్సు, లారీని క్రేన్‌తో తొలగించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

మొదటి పేజీ తరువాయి

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. క్వింటాల్ మీద రూ.2000ల చొప్పున పత్తి రైతులు నష్టపోతున్నారు. మాటల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి, చేతల్లో నరకం చూపిస్తున్నాయని అన్నారు. వరదలు, తుఫాన్‌ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే తుగ్లక్ నిర్ణయాలతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదు. ఒకవైపు అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయింది. పంట చేనులన్నీ దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 8 నుంచి 12 శాతం తేమ విధానాన్ని సవరించి, కపాస్ యాప్ ని రద్దు చేయండి. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వల్ల కపాస్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు కష్టమైన పని. గత సంవత్సరం లాగానే 12 క్వింటాల పత్తి కొనాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కసారి కూడా నోరు విప్పరు. రైతుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు. కేసీఆర్‌ని, బీఆర్ఎస్‌ని తిట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు మరో పని చాతకాదు. కాంగ్రెస్ ప్రశ్నించదు. బీజేపీ అడగదు అంటూ మండిపడ్డారు. రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా?. యూరియా బస్తాల కోసం రైతులను లైన్‌లో నిల్చోపెట్టినందుకు విజయోత్సవాలా?. ములుగు నియోజకవర్గంలో చింతకుంట, మంగపేట మండలాల నుంచి వచ్చిన రైతు వెంకటేశ్వర్లు, రైతు లక్ష్మయ్య మక్కలు అమ్మడానికి ఎనుమాముల మార్కెట్‌కి వచ్చారు. క్వింటల్ మక్కలు రూ.1800 కు రైతులు అమ్ముతున్నారు, రూ.2400 మక్కకు మద్దతు ధర. మక్క రైతులు ఒక క్వింటాలకు రూ.570 నష్టపోతున్నారు. ఎవరికైనా మక్క రైతులకు పైసలు విడుదల చేశారా అని మార్క్ ఫెడ్ అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని సమాధానం ఇచ్చారు. పోయిన యాసంగిలో రైతులకు రావలసిన రూ.1,100 కోట్ల బోనస్‌ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్న రైతులకు కూడా రూ.1,400 కోట్ల బకాయిలు పడ్డాయి. పంటల భీమా తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అయినా పంటల బీమాను రైతులకు అందించడంలో విఫలమైంది. పంటల బీమా ఉండి ఉంటే నష్టపోయిన పంటకు రైతులకు నష్టపరిహారాలు అందేది కదా. బోనస్ ఎగ్గొడివితి. రైతుబంధు రెండు పంటలకు ఎగబెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కరెంటు నుండి కాంట దాకా అన్నీ సమస్యలే. కరెంటు లోవోల్టేజ్ వల్ల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతుబంధు రాదు. రుణమాఫీ జరగదు. బోనస్ ఎగ బెడతావు. పంటల బీమా లేదు. ఇంతే కదా రేవంత్ రెడ్డి. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిని కలిసి నిబంధనలు ఎత్తివేసి పత్తికొనే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వరంగల్ వరదల్లో 20 వేల ఇండ్లు మునిగిపోయాయి. సకాలంలో గేట్లు ఎత్తి ఉంటే వరంగల్ నగరం మునిగిపోయేది కాదు. మునిగిపోయిన ఇళ్లకు రూ. 15 వేలు ఇస్తామన్నారు. రెండు నెలలు అయింది ఒక రూపాయి ఇవ్వలేదు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# హిడ్మా మృతి, 28 మంది అరెస్టు

మొదటి పేజీ తరువాయి



మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో దొరికిన డెయిరీలో వీరి సమాచారం లభించడంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.
కీలక నేతలు అరెస్టు
పోలీసులకు చిక్కిన 28 మందిలో మావోయిస్ట్ పార్టీకి చెందిన కీలక సభ్యులు ఉన్నట్లు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అధికారులు గుర్తించారు. వారిలో, ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జికి రక్షణగా ఉన్న తొమ్మిది మంది సుశిక్షితులైన కమాండోలు, దేవ్ జికి రక్షణ దళం కమాండర్ జ్యోతి సైతం ఉన్నారని అధికారులు వెల్లడించారు. మిగతా 19 మంది, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాకు రక్షణగా ఉన్న ప్లటూన్ సభ్యులని ఎస్ఐబీ అధికారులు తెలిపారు.
వీరంతా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు పార్టీ వారని, వారికి గోండు భాష, కొంతమందికి కొద్దిగా హిందీ తెలుసునని అధికారులు వివరించారు. గోండు భాషతో పాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ లలో మాట్లాడే భాష తెలిసి వారితో తెలుగులోకి అనువదించే వారి కోసం పోలీస్ అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలిపారు.

## చెరుకూరి నాగార్జునపై మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు..

### జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్.... అనుమోలు భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన టౌన్ సిఐ రమేష్..

**నాగార్జునపై క్రైమ్ నెంబర్ 224/25 అండర్ సెక్షన్ 329(3)259(బి)351(2)బి ఎన్ ఎస్ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు.**




మధిర నియోజకవర్గ కేంద్రంలో సంచలనం కలిగించిన భూవివాదంపై ఎట్టకేలకు మధిర టౌన్ పోలీసు విచారణ చేపట్టి కేసు నమోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. మధిర మున్సిపాలిటీకి చెందిన రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు మధిర - విజయవాడ రోడ్ లోని 221 సర్వే నెంబర్లు 254.8 చదరపు గజాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, నా స్థలం వద్దకు నేను సెప్టెంబర్ 10వ తారీఖున వెళ్లి అక్కడ నా స్థలంలో ఉన్న పిచ్చి మొక్కలు పీకిస్తుంటే అక్కడికి పట్టణానికి చెందిన చెరుకూరి నాగార్జున అనే వ్యక్తి వచ్చి నా స్థలంలో నువ్వెవరివి మొక్కలు పెరగటానికి అని నన్ను బెదిరించి..ఇది నా స్థలం దీంట్లోకి వస్తే నీ సంగతి చూస్తా..? నీ అంతు తేలుస్తా..? నీకు దిక్కున్న కాడ చెప్పుకో అని నన్ను బెదిరించాడని రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమోలు భాస్కరరావు ఫిర్యాదు మేరకు టౌన్ సిఐ రమేష్ విచారణ చేపట్టి అతనిపై క్రైమ్ నెంబర్ 224/5 అండర్ సెక్షన్ 329(3)259(బి)351(2) బి ఎన్ ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగినట్లు అనుమోలు భాస్కరరావు పేర్కొన్నారు. ఈ కేస్ కు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ కూడా అనుమోలు భాస్కరరావుకి పోలీసులు ఇచ్చినట్లు మీడియాకు తెలియజేశారు. ఇప్పుడు మధిరలో ఈ కేసు విషయం చర్చనీయంగా మారింది. ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే అట్టివారిపై ఈ విధంగానే చర్యలు ఉంటాయనేది పోలీసుల కేసు నమోదు చేయడంతో తేటతెల్లమైంది. ఈ భూ వివాదం మధి

## మధిర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

### అన్నదానాన్ని ప్రారంభించిన మల్లాది వాసు..



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**
మధిర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ మల్లాది వాసు సవిత దంపతులు టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షపరులకు దాతల సహకారంతో 41 రోజులు పాటు అన్నదానాన్ని ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి దీవెనలు మధిర ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయ

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ...

### విద్యార్థులకు వ్యాసరచన మరియు క్విజ్ కాంపిటీషన్ పోటీలు..

**జన సముద్రం న్యూస్**
**యాదాద్రి భువనగిరి జిల్లా:**





58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు 5వ రోజు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వ్యాసరచన మరియు క్విజ్ కాంపిటీషన్ కార్యక్రమము నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల అలంకరణ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి. అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత వహించినారు. అతిథులుగా
ఆర్డీవో శ్రీ కృష్ణారెడ్డి , డిపిఓ శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి , డిఎంహెచ్ఓ శ్రీ మనోహర్, భువనగిరి పట్టణ సీఐ శ్రీ రమేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ షరీఫ్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ,శ్రీ మాటూరు బాలేశ్వర్ ,మరియు జంపాల అంజయ్య పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో అతిథులందరూ ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు వ్యాసరచన మరియు క్విజ్ పోటీలలో పాల్గొన్నారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ మేడం శ్రీమతి రఘు అఖిల క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి ఉపాధ్యాయులు భగయత్ స్కూలు ఉపాధ్యాయులు. ఎం పురుషోత్తం బీసీ గురుకుల నుండి నరసింహ శ్రీనివాస , మైనార్టీ గురుకుల నుండి బిక్షపతి , హ్యాపీ మెడోస్ స్కూల్ నుండి కే కీర్తన ప్రెసిడెన్సీ స్కూల్ నుండి ఎం స్వర్ణలత పాల్గొనడం జరిగింది ఇంకా ఈ సమావేశంలో పట్టణ పుర ప్రముఖులు గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత మడావి హీడ్మా ఎన్ కౌంటర్




**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (నవంబర్ 18)**
అల్లూరి జిల్లా నక్సల్ మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత మాడావి హిడ్మా (43) హతమయ్యాడు అతని భార్య కూడా మృతి చెందినట్లు సమాచారం అల్లూరి జిల్లా రంపచోడవరం ఏజెన్సీలోని మారేడుపల్లి అడవుల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు సమాచారం ఈ మేరకు ఏపీ తెలంగాణ సరిహద్దులో జరిగిన ఎన్ కౌంటర్ లో హిడ్మా తో పాటు ఆయన భార్య హేమ కూడా చనిపోయారు ఈ మేరకు ఏపీ డిజిపి హరీష్ గుప్తా ప్రకటించారు మంగళవారం ఉదయం 6గంటల నుంచి 7 గంటల మధ్య పోలీసులు మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు అడవుల్లో మావోయిస్టుల కదలికలు పెరిగినట్లు సమాచారం అందుకున్న పోలీసులు కుంబింగ్ నిర్వహించారు అనంతరం మావోయిస్టులు కాల్పులు జరపగా పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు ఈ కాల్పులో హిడ్మా హేమ తోపాటు వీరికి సెక్యూరిటీగా ఉన్న నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు సమాచారం.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జన సముద్రం న్యూస్**
**యాదాద్రి భువనగిరి జిల్లా:**



మునుగోడు శాసనసభ్యులు మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు వలిగొండలో ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యలో భువనగిరి పట్టణ నల్లగొండ రోడ్డులో భువనగిరిపట్టణ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలకడం జరిగింది ఈకార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులను ఏనాటికి మరువలేనని మొదటగా పార్లమెంట్ సభ్యులుగా నన్ను ఆదరించి గౌరవించి ఎన్నో త్యాగాల చేసి పార్టీ కోసం నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ పదవులలో సరైన సముచిత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నానని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్,నక్కల ఆదినారాయణ యాదవ్ ఈరపాక నరసింహ పడిగెల ప్రదీప్, నాగారం శంకర్ ఏడు మేకల మహేష్ యాదవ్ ఎండి, వాజిద్ 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు ఉపేందర్ చారి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గ్యాస్ చిన్న బింగి నరేష్ జువ్వగాని శ్రీధర్ గౌడ్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్ రాంనగర్ శ్రీను దాసరి మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ ఇసుక రవాణా 'ఇందిరమ్మ ఇల్లు' కూపన్ పేరుతో మనుగడలో ఉన్న మోసం



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...**
రాయపట్నం రేవు నుంచి వెంచర్ లో కి ఇసుక ఆక్రమణ రవాణ
ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్ల కూపన్ల పేరును దుర్వినియోగం చేస్తూ కొందరు వ్యక్తులు వెంచర్ ప్రాంతాల్లోకి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ఘటన మధిర లో చోటుచేసుకుంది. అధికార అనుమతులు లేకుండా ప్రభుత్వ పథకం పేరును ఉపయోగించి ట్రాక్టర్లు, లారీల, ద్వారా ఇసుకను తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
ఇసుక రవాణాకు అవసరమైన పర్మిట్ లేకుండానే కూపన్ చూపించి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం. దీంతో ఇసుక మాఫియాకు ఇది కొత్త పద్ధతిగా మారిందని గ్రామస్తుల ఆందోళన.స్థానికులు వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు అధికారులను కోరుతున్నారు.

## జిల్లా కేంద్రంలో వేదపాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**జన సముద్రం న్యూస్**
**యాదాద్రి భువనగిరి జిల్లా:**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో వేద పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని జిల్లా సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నరసింహ చారి ఆధ్వర్యంలో భువనగిరి ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు ప్రముఖ ప్రవచన కర్తలు చిన్న జీయర్ స్వామి చాగంటి కోటేశ్వర రావు గరికపాటి నరసింహారావు గార్ల సూచన మేరకు గౌ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు ప్రతి జిల్లా కేంద్రంలో వేద పాఠశాల ఏర్పాటు దిశగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో సంబ తీత అధికారుల ద్వారా స్థలం కేటాయించాలని గౌ ఎం ఎల్ ఏ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని కోరగ
ఇప్పుడున్న పరిస్థి తుల్లో వేద పాఠశాల ఏర్పాటు ఆలోచన చాలా మంచి ఆలోచన అని అన్నారు త్వరలో సంభాతిత అధికారులతో చర్చించి వేద పాఠశాల ఏర్పాటు కు సహకరిస్తాం అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ధర్మకర్తలు కనుగంటి ప్రేమ్ కుమార్ బెండే శ్రీకాంత్ పిట్టల వెంకటేష్ పిట్టల బాలరాజ్ సామల రవిందర్ పిలక సతీష్ ధాత్రక్ దయాకర్ ఉదయ్ కుమార్ లతో పాటు ఆలయ ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, నవంబర్ 18**



బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బాల్య వివాహం గురించిన సమాచారం అందించి వివాహం జరగకుండా చూసిన జమ్మికుంట మండలం పాపక్కపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు గ్రామంలో బాల్య వివాహం గురించి తెలిసి తల్లి, దండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ మరల వివాహం చేసేందుకు ప్రయత్నించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్య వివాహం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కోర్టు నుండి ఉత్తర్వులు జారీ అయ్యేలా చూశారు.వీరిద్దరిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బంది, అధికారులపై ఉందని అన్నారు. కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే సిడిపిఓ, సూపర్వైజర్,తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా కేసు నమోదుకు ఫిర్యాదు చేయాలని అన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం ఎవరైనా 1098 హెల్ప్ లైన్ కు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# కమ్యూనిస్టు పార్టీ శతజయంతి

## ఖమ్మంలో మహాసభకు భారీగా ప్రజానికం రావాలంటూ విజ్ఞప్తి జంగల్, జమేన్" ఉద్యమం ప్రజల్లోకి రావాలి సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హనుమకొండకు చేరిన బస్సు సీపీఐ ప్రచార జాతా ఎల్కతుర్తి,లో స్వాగతం పలికిన శ్రేణులు





ఎల్కతుర్తి 18 నవంబర్ (జనసముద్రం)

భారత కమ్యూనిస్టు పార్టీ శతవత్సరోత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న మహాబహిరంగ సభకు తెలంగాణ జిల్లాల ప్రజలు విశాలంగా తరలిరావాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్ర సమితి నిర్ణయం మేరకు "జై జంగల్, జమేన్" ఉద్యమం చరిత్రను మరోసారి ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు, ప్రజా పోరాటాల స్ఫూర్తిని తిరిగి జ్వలింపజేయాలనే ధ్యేయంతో ఈ సమాహారం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ...కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రయాణం ఈ దేశంలో సామాజిక న్యాయం, భూమి కోసం పోరాటం, కార్మిక-రైతు హక్కుల సాధనకు అంకితమై ఉంది" అని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భవించిన దశ నుండి "దున్నేవారికి భూమి" అనే నినాదమే కోట్లాది పేదల జీవన మార్గాన్ని మార్చిందని గుర్తు చేశారు.రాజ్య హింసకు వ్యతిరేకంగా చారిత్రక పోరాటంమన తెలంగాణ జిల్లాల్లో రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా జరిగిన అన్యాయాలు, హింసాత్మక చర్యలపై కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు ప్రశ్నించిందని, ప్రజా సమస్యలపై రాజశక్తిని నిలదీసిన చరిత్రకే పార్టీ నిలబడినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలోనూ అనేకమంది పోరాటకారులు ప్రాణత్యాగం చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. కార్మిక, రైతు, దళిత, గిరిజన హక్కుల కోసం నిరంతర పోరాటం.దేశంలోని కార్మిక హక్కులు, రైతు హక్కులు, విద్యార్థుల హక్కులు, ముఖ్యంగా దళితులు, ఆదివాసులు, గిరిజనుల జీవించే హక్కు కోసం కమ్యూనిస్టు పార్టీ గత 100 ఏళ్లుగా నిరంతరంగా పోరాడుతూ వచ్చింది. "జీవించే హక్కు %-% వినే హక్కు" ప్రజాస్వామ్యానికి పునాది అంటూ, నేటి రాజకీయ పరిస్థితుల్లో ఆ హక్కులు ప్రమాదంలో ఉన్నాయని నాయకులు వ్యాఖ్యానించారు.దళితులు%-%ఆదివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్న పిలుపుభూమి, అరణ్యం, నీరు, విద్య, ఉపాధి, స్వాభిమాన హక్కుల కోసం పోరాటాల చరిత్రను భవిష్యత్తు తరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఖమ్మంలో జరగబోయే ఈ శతజయంతి సభ కీలకమని పార్టీ నాయకులు తెలిపారు.

ఈ మహాసభను విజయవంతం చేయడానికి దళితులు, గిరిజనులు, ఆదివాసులు ప్రజా స్వామ్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే తక్కల్లపల్లి శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి. కలవేని శంకర్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐ నాయకులు మారుపాక అనిల్ కుమార్ మణికంఠ రెడ్డి పల్లె నరసింహ కన్నం లక్ష్మీనారాయణ నేదునూరి జ్యోతి కర్రె బిక్షపతి ఆదర్ శ్రీనివాస్ మండ సదాలక్ష్మి మధ్యల ఎల్లేష్ తోట బిక్షపతి స్థిరబోయిన కరుణాకర్ ఊట్కూరి రాములు కర్రె లక్ష్మణ్ మర్రి శ్రీనివాస్ కామెర వెంకటరమణ శనిగరపు రాజ్ కుమార్ మరి విజయ్ గడ్డం రాజనర్స్ నకిర్త ఓదెలు జక్కు రాజు గౌడ్ నిమ్మల మనోహర్ తండ మొండయ్య బొంత మల్లయ్య వేముల కృష్ణ తులసి రామ్ మోహన్ రెడ్డి గడ్డం లలిత తిరుమల తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసిన రూరల్ ఎస్ఐ ఉమా సాగర్

జగిత్యాల నవంబర్ 18 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల రూరల్ ఎస్ఐ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమా సాగర్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను అయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.18)





జనసముద్రం న్యూస్ భువనగిరి:-మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూఅదనపు కలెక్టర్ వీరా రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమక్షంలో అధికారులు,ఉద్యోగులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు.గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు.అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,టీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు,వైద్య శాఖ అధికారి డా.మనోహర్,జిల్లా,పలు విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ."

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ మరియు అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థులందరూ మొదట తమ తల్లిదండ్రులను మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కుటుంబాలలో ఆర్థికపరమైన సమస్యలతో పాటు, ఆరోగ్యపరమైన సమస్యలతో చాలామంది తమ జీవితాలను కోల్పోతున్నారని, ఆల్కహాలు, సారాయి, గంజాయి మొదలగు వాటిని సేవించడం వల్ల చాలామంది విద్యార్థులు తమ జీవితాలను కోల్పోతున్నారని, యవ్వనం లోనే చనిపోతున్నారని ఈ అంశాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులు కోరారు. మత్తుపదార్థాలను అక్రమంగా రవాణా చేసే వ్యక్తులను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ,అలాగే తమ పరిసరాలలో ఎక్కడైనా మత్తుకు బానిసలైన వ్యక్తులను కౌన్సిలింగ్ చేసి, వాటిని తీసుకోకుండా అవగాహన కల్పించాలని , తమ కుటుంబాలలో ఉన్న తల్లిదండ్రులను ఇకనుండి వాటికి దూరంగా మీ ఇంటి నుండి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకులుఎం.కుమార్, స్టూడెంట్ కౌన్సిలర్ బి శ్రీను, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు జె స్వాతి, చొప్పరి శ్రీనివాస్, అధ్యాపకులు పర్వీన్ బేగం, సాదిక్ అలీ, రవి కిరణ్, నవీన్ భార్గవి సురేందర్ కిరణ్ కుమార్ సరిత స్వరూప సృజన శ్రవణ్ బుడమ రవి పూర్ణిమ భాగ్యలక్ష్మి లక్ష్మి సత్యనారాయణ కళావతి పాల్గొన్నారు

# డ్రగ్స్ నిరోదానికి యువత సంకల్పం తీసుకోవాలి








జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్...

నష ముక్త్ భారత్ అభియాన్ ను ఏర్పడి ఐదు సంవత్సరాలు అయినా సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మధిర నందు మహిళ శిశు సంక్షమశాఖ మధిర వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సాంబయ్య గారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అటువంటి వ్యక్తులు తారసపడితే వారిని మంచి మార్గంలో నడిపించటానికి ప్రయత్నం చేయాలనీ కోరారు మరొక అతిధి కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీ మాధవరపు నాగేశ్వరరావు రిటైర్డ్ ఎంపీడీఓ గారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన సామజికంగా ఆర్థికంగా ఆరోగ్య పరంగా నష్టం జరుగుతున్నదని తెలిపారు ఐసీడీస్ నుండి శ్రీ గుడపాటి కృష్ణ గారు మాట్లాడుతూ యువత దేశానికి చాలా అవసరం అని కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు కొనసాగాలని కోరారు షేర్ సేవా సంస్థ కౌన్సిలర్ హనుమంతరావు గారు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడిన వారిని గుర్తించే లక్ష్యణాలను గురించి తెలిపారు అనంతరం విద్యారులచే ప్రతిజ్ఞ చేసారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు షేర్ సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ స్థాయి షాట్ పుట్ లో ఎంపికైన నిత్యశ్రీ

## నిత్యశ్రీ ని అభినందించిన న్యూ డైమన్షన్ ఉన్నత పాఠశాల యాజమాన్యం



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.18)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలోని న్యూ డైమెన్షన్ ఉన్నత పాఠశాల 8 వ తరగతి విద్యార్థి నిత్యశ్రీ 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ 14నుండి 16వరకు నిర్వహించారు.ఈ అథ్లెటిక్స్ విభాగం లో షాట్ పుట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో జూనియర్ కేటగిరికి ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ పులిమామిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ షాట్ పుట్ లో రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఎంపిక అయిన మా పాఠశాల విద్యార్థి నిత్యశ్రీ భవిష్యత్ లో మంచి క్రీడాకారిణిగా ఎదగాలని కోరుకున్నారు.మా పాఠశాల తరుపున నిత్యశ్రీ కి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి షాట్ పుట్ పోటీల్లో విజేతగా నిలిచి యాదాద్రి జిల్లాకి మా పాఠశాల కి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూచిత్ర సుభాష్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు రూపాలి బిదారి,స్పోర్ట్స్ ఇంచార్జ్ విష్ణు రెడ్డి,పి ఈ టి లు నరేష్,లక్ష్మీ,పాఠశాల కోచ్ బృందం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం పునర్నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం.

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



ఆమనగల్ మండలం మూర్తిజపల్లి హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం హనుమాన్ దేవాలయ కమిటీకి అందజేసినట్లు కర్ణాటిసాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. మూర్తుజాపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇందిరమ్మండ్లను మంజూరు చేస్తున్నదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తుల కోరిక మేరకు హనుమాన్ దేవాలయం మరమ్మతులకు నోచుకోక కళావిహీనంగా తయారైందని దీనికోసం లక్ష రూపాయలు ఎమ్మెల్యే సమక్షంలో మూర్తుజాపల్లి దేవాలయం కమిటీకి అందజేసినట్లు కర్ణాటిశాయి రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నర్సింలు.కాంగ్రెస్ పార్టీలో జిల్లా నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి. నరెందర్ రెడ్డి . వీరారెడ్డి. రత్నాకర్ రెడ్డి. అల్వాల్ రెడ్డి. కొండల్ రెడ్డి . శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా భరోసా సెంటర్"

## జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్, మహబూబాబాద్ నందు , భరోసా టీం అవగాహన సదస్సు "

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 18

మహబూబాబాద్ జిల్లా
వుమెన్ సేఫ్టీ వింగ్ - హైదరాబాద్ మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ మహబూబాబాద్ నందు వరల్డ్ డే ఫర్ ది ప్రివేన్షన్ అఫ్ అండ్ హీలింగ్ ఫ్రమ్ చైల్డ్ సెక్సువల్ ఎక్సప్లటేషన్,అబ్యూస్ అండ్ విఓలెన్స్ సందర్బంగా భరోసా టీం, అవగాహన కార్యక్రమంను , భరోసా ఎస్సై ఝాన్సీ %ఌ% స్టాఫ్, మరియు జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాష్టర్ గారు కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
రకరకాల పద్ధతుల్లో మాయమాటలు చెప్పి అమ్మాయిలను, మహిళలను మోసాలు చేస్తున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, , జాగ్రత్తతో మెలగడం



వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వారు పేర్కొన్నారు.
జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ మహబూబాబాద్ దాదాపు 400 మంది విద్యార్థినీ విద్యార్థులకు:-
సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా భరోసా టీం బ్యాడ్ టచ్%ఌ% గుడ్ టచ్ గురించి పాటల మరియు నాటక రూపకం లో వివరించడం జరిగింది. ఇన్స్టాగ్రామ్ లో బాలికల పైజరిగే నేరాల గురించి కూడా నాటక రూపకంగా వివరించడం జరిగింది.
సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు.
మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా పోలీస్ వారికి సమాచార అందించాలని సూచించారు.
సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని వారు పేర్కొన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు.
భరోసా సెంటర్ మరియు విధులు గురించి, మహిళలకు మరియు పిల్లలకు భరోసా సెంటర్ కల్పిస్తున్న సదుపాయాలు గురించి, ఫోక్స చట్టం గురించి మరియు కొన్ని కేస్ స్టడీ ల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు సార్, హైస్కూల్ అధ్యాపక సిబ్బంది,
భరోసా ఇంచార్జ్ ఎస్సై జె.ఝాన్సీ,కో-అర్డినటార్ &కౌన్సలర్ సిహెచ్ .జ్యోష్ణ,సపోర్ట్ పర్సన్స్ కే.బేబీ మరియు పి.రేణుక ఏ ఎన్ ఎం ఎం పార్వతి,డి.ఈ.ఓ&అకౌంటెంట్ బి.రేణుక మరియు రీసిప్షనిస్ట్ డి.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి,

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా పర్యటించారు, మండలంలోని మూడుపూగల్, అయోధ్య,ఆమనగల్, ఐకెపి, సహకార శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, కేంద్రాల వద్ద రైతుల సౌకర్యార్థం త్రాగునీరు టెంట్స్ చైర్స్ సదుపాయాలు కల్పించాలని, సన్న వడ్లు, దొడ్డు వడ్లు కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలన్నారు, కొనుగోళ్లు చేసి వెంట వెంటనే తరలించాలని వాతావరణ మార్పులు తదితర అంశాలపై రైతులకు సమాచారం అందించాలని



సూచించారు,రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతు వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరితగతిన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చర్ మిషన్, ప్యాడీ క్లీనర్స్, వేయింగ్ మిషన్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు,
కేంద్రాలలో ధ్యానం వచ్చే వివరాలు రిజిస్టర్ గన్ని సంచుల రిజిస్టర్, రైతుల వారి కొనుగోళ్ల చెల్లింపుల రిజిస్టర్,రవాణా, స్టాక్ రిజిస్టర్, లను పరిశీలించి రైతులతో మాట్లాడారు,
ప్రత్యేక అధికారులు, అన్ని కేంద్రాలను పరిచిలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు,
ఈ తనిఖీల్లో ఏడీఏ శ్రీవాసరావు, తహసిల్దార్ రాజేశ్వరరావు, ఏవో తిరుపతి రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# కామ్రేడ్ భూపాల్ రెడ్డి మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున సంతాపం

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.18)
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మాజీ కార్యదర్శివర్గ సభ్యులు,చౌటుప్పల్ మాజీ సర్పంచ్ కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి మృతికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి,కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.కామ్రేడ్ భూపాల్ రెడ్డి చౌటుప్పల్ ప్రాంతంలో రైతుల,వ్యవసాయ కూలీల,అసంఘటిత కార్మికుల సమస్యల




పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజలకు పక్షాన జీవితాంతం నిలబడ్డ ప్రజానాయకుడని అన్నారు.చౌటుప్పల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గ్రామంలో ప్రజలందరి సంక్షేమం కోసం,గ్రామ అభివృద్ధి కోసం విశిష్ట సేవలు అందించిన గొప్ప వ్యక్తిని అన్నారు.చౌటుప్పల్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సాగు నీరు కీలకమని భావించి పిల్లాయిపల్లి కాలువకోసం అనేక పోరాటాలు నడిపి కాలువను సాధించి రైతులకు సాగునీరు అందించి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించి నారని అన్నారు.నిరంతరం ఎర్రజెండా రాజ్యం కోసం,దోపిడి రహిత సమాజం కోసం,సమ సమాజం కోసం పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ భూపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం వామపక్షవాదులు,ప్రజాతంత్ర వాదులు కృషి చేయాలని వారు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.18)
జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణ కేంద్రంలో కొలువై ఉన్న చల్లని తల్లి భక్తుల కొంగు బంగారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానాన్ని ఇంకా ఎక్కువ స్థాయిలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జ్ పై నుండి దూకి వ్యక్తి ఆత్మహత్య



యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.18)
జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని నల్గొండ రోడ్డు బైపాస్ బ్రిడ్జి పై నుండి దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు భువనగిరి పట్టణంలోని బహార్ పేటకు చెందిన బానుక సంతోష్ గా పోలీసులు గుర్తించారు.మృతునికి భార్య,ఒక బాబు ఉన్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఇల్లూరు వాస్తవ్యులు స్నేహితులు ప్రేమ్,నగేష్ లక్ష్మణ్ లు ఈరోజు మధిరలోని మదర్ థెరిస్సా సేవాసదనము అన్నదానం.

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్.. మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలోని మానసిక దివ్యాంగ పిల్లలకు అన్నవితరణ చేసినారు.



ప్రేమ్ నగేష్ లక్ష్మణ్ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా చల్లగా ఉండాలని , మీరు స్టడీస్ లో వర్క్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము. ప్రేమ్, నగేష్, లక్ష్మణ్ మీ సంతోషంను మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము
మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423 9000328300

## ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి...

మేడ్చల్ మల్కాజిగిరి,
18 నవంబర్ జనసముద్రం న్యూస్..
కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో, సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గం లోని దీన్ దయాల్ నగర్ రోడ్ నెంబర్ 7 లో మొరా సుధాకర్ ముదిరాజ్ గృహమునందు నిర్వహించిన ప్రత్యేక పూజలో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , సుధాకర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రాము యాదవ్, నవీన్, కాలనీ అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 20న సిపిఐ సభను జయప్రదం చేయాలని ప్రచారం

### జాతాను జయప్రదం చేయండి పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ పిలుపు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 18
మహబూబాబాద్ పట్టణ పరిధిలో
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నవంబర్ 20న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ సభను జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా కార్మికుల పక్షాన పోరాడింది సిపిఐ ఒకటే అన్నారు దేశంలో లక్షలాది ఎకరాలు భూ పోరాటం నిర్వహించి పేద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ అన్నారు దోపిడీ పెత్తందారి గడియలను బద్దలు కొట్టి ఉద్యమించిన పార్టీ సిపిఐ వందేళ్ల పండుగ సందర్భంగా నవంబర్ 20న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వస్తున్న జాతాను జయప్రదం చేసి వందలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేని శంకర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి పాల్గొంటారని పెరుగు కుమార్ తెలిపారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు మేక వీరన్న చిలువేరు వికాస్ మంద శంకర్ పాల్గొన్నారు

# ప్రస్తుత వాతావరణ (శీతాకాలం) నేపథ్యంలో పిల్లలకు తగిన ఏర్పాట్లు సమకూర్చాలి,

## డైట్ మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో,

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 18**

మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ (ఓల్డ్ కలెక్టరేట్) తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్



కాలేజ్ (బాయ్స్ ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు,స్టడీ అవర్లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడారు, వసతి గృహంలోని డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు నాణ్యమైన రుచికరమైన వేడివేడి ఆహారాన్ని అందించాలని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు, ప్రతి సబ్జెక్టులో పట్టు సాధించే విధంగా పిల్లలకు విద్యా బోధనలు అందించాలని, పిల్లలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరు శాతం పెంచాలని, సూచించారు,షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు, అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు,టైం టేబుల్ ప్రకారం తరగతి లను నిర్వహించాలని ఆదేశించారు,ఈ తనికెల్లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్ రావు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# జగిత్యాల జిల్లా తుర్కాశ సంక్షేమ సంఘం

**(జన సముద్రం న్యూస్ 18 నవంబర్ 2025 )**



యాత్రకు వెళ్లిన మా ముస్లిం సోదరి సోదరులకు సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో అకాల మరణం చెందటం అత్యంత బాధాకరం వారి ఆత్మలకు అల్లా మగ్ఫిరత్ ప్రసాదించాలి వారి కుటుంబ సభ్యులకు సహనం ధైర్యం ఇవ్వాలని అల్లాహ్ తాలాతో తుర్కాశ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా కమిటీ దువా చేయడం జరిగింది.

# ద్వాదశ జ్యోతిర్లింగ కేదారేశ్వర క్షేత్రంలో భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం & కార్తీక వన సమారాధన.

**జన సముద్రం న్యూస్ నవంబర్ 18 బ్యూరో చీఫ్.**

ఏపీకి చెందిభద్రాచలంకు సమీపంలో కుక్కునూరు మండలం పెద్ద రావి గూడెం లో వేంచేసిఉన్న పార్వతి సమేత కేదారేశ్వర జ్యోతిర్లింగ క్షేత్రంలో, దివ్య క్షేత్రం భద్రాచలంకుచెందిన ఈ మధ్యనే ఎన్నికలు నిర్వహించుకున్న భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం నూతన కార్యవర్గం కేదారేశ్వర క్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్తీక వన సమారాధన (వనభోజనాలు) కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీ సమేత కేదారేశ్వర స్వామి వారికి, ద్వాదశ జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 35 సంవత్సరాలుగా పురోహిత సంఘం అధ్యక్షులుగా ఎన్నిక అవుతున్నరామావఝుల. రవికుమార్ శర్మను దేవాలయ అర్చకులు, పురోహితులు, భక్తులు ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు.అనంతరం పురోహిత సంఘం



కమిటీ వారితో భక్త రామదాసు సేవా సమితి అధ్యక్షులు విజయ గోపాల్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన బ్రాహ్మణ కుటుంబ సభ్యులు, పురోహితులు కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక మెజీషియన్ శ్రీ తిరుపతి ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించి వన సమారాధనలో పాల్గొన్న వారిని ఆనందింప చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో అధ్యక్షులు రవికుమార్ శర్మ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ శర్మ, ఉపాధ్యక్షులు అశోక్ కుమార్




శర్మ, వేణుగోపా లాచార్యులు, సత్యప్రసాద్ శర్మ, కార్యదర్శులు ఆర్. వి , శ్రీనివాస్, కంజర్ల. జగన్ ,ఈసీ మెంబర్స్ కాకర శ్రీనివాస్ శర్మ, మరింగంటి రాంబాబు, ఉక్కపట్నం, రామాచార్యులు, కాదంబరి కృష్ణ శర్మ, సౌమిత్రి .శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కేదారేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు సుబ్బారావు శర్మ, కౌతా. ప్రసాద్, పురోహిత మిత్రులు వేలది శ్రీనివాస్, అధిక సంఖ్యలో పురోహితులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మేడలో పుస్తెల తాడు లాక్కెళ్ళిన దొంగ అరెస్ట్ రిమాండ్



**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూలల్ (నవంబరు18)**

నిందుతుని వద్ద 20,150/- రూపాయలు స్వాధీనం సీసీ కెమెరాల ఆధారంగా నిందితుని అరెస్ట్వివరాలు వెల్లడించిన పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ నిందితుడు మెరుగు భాస్కర్ తండ్రి లింగయ్య వయస్సు 53 సం లు శాంతి నగర్ ఈ సందర్భంగా సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతు సిరిసిల్ల పట్టణ పరిధిలోని మెహర్ నగర్ కి చెందిన గాదె రాణి అనే వృద్ధురాలు ఇంటిలో ఒక్కతే ఉండగా సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ కి చెందిన మెరుగు భాస్కర్ అనే వ్యక్తి మధ్యాహన సమయంలో తలుపులు తీసుకిని లోనికి వచ్చి గాదె రాణి మెడలోని బంగారు పుస్తెల దొంగలించె ప్రయత్నంలో రాణి పుస్తేల తాడుని గట్టిగా పట్టుకొనగా దొంగ చేతికి పూస్తే రెండు గుండ్లు రాగా వాటిని పట్టుకొని దొంగ పారిపోగా రాణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో బాగంగా రెండు బృందాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ఆధారంగా భాస్కర్ ని తనఇంటి వద్ద అరెస్ట్ చేసి విచారించగా భాస్కర్ నేరం ఒప్పుకొనగా దొంగిలించిన సొత్తు అమ్ముకొని వచ్చిన డబ్బుల జల్సాలకు వాడుకోగా మిగిలిన డబ్బు సిజ్ చేసి రిమాండ్ కి తరలించారు.

# అన్నోజీగూడలో ఘనంగా శీతల పండుగ ఉత్సవాలు

## -ముఖ్యఅతిథిగా పోచారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.18)**

జనసముద్రం న్యూస్ పోచారం మునిపాటి అన్నోజీగూడలో గిరిజనులు శీతల పండుగను ఆనందోత్సవాలతో బంజారా లు లంబాడీలు ఘనంగా జరుపుకుంటారు.ఇదే ప్రకృతిని ఆరాధించే పండుగ ఈ పండుగలో సీతల్ భవాని దేవతను పూజిస్తారు.పశుసంపద ఆరోగ్యం మరియు తండా గ్రామ సౌభాగ్యం కోసం ప్రార్థిస్తారు.గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి




గ్రామంలో తండాలో యువతులు బోనాలు నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ పండుగ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారు.గిరిజన సాంప్రదాయపద్యంలో నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ నానవత్ రెడ్యా



నాయక్,సంత్ సేవాలాల్ ఆలయ చైర్మన్ గోవింద నాయక్,ఆలయ పాలకమండలి సభ్యులు,మాజీ కౌన్సిలర్లు,రాజకీయ నాయకులు,పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.18)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు మంగళవారం నాడు 195 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో స్వర్ణ పతాకాన్ని సాధించిన భవన్స్ విద్యార్థిని పఠాన్ సానియా బేగం...

## విద్యార్థిని శాలువాతో సన్మానించిన మల్కాజిగిరి జిహెచ్ఎంసి ఉప కమిషనర్ జకియా సుల్తానా..

**మేడ్చల్ మల్కాజిగిరి**

**18 నవంబర్, జన సముద్రం న్యూస్**

మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, కిస్తాపూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో, భవన్స్ వివేకానంద కాలేజ్ (సైనికపురి) విద్యార్థిని పఠాన్ సానియా బేగం స్వర్ణ పతకం సాధించి గర్వకారణంగా నిలిచింది.



బీకాం కంప్యూటర్స్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సానియా, రంగా రెడ్డి జిల్లా జట్టు తరఫున ఆడి, ఫైనల్లో వరంగల్ జట్టును ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. నవంబర్ 13 నుంచి 16 వరకు జరిగిన ఈ పోటీల్లో ఆమె అద్భుత ప్రతిభను ప్రదర్శించింది.సానియాకు ఆచార్యులు, కోచ్‌లు ప్రశంసలు కురిపించారు. ఆమెకు శిక్షణ అందిస్తున్న కోచ్ వై.రాజు మార్గదర్శకత్వంలో ఈ విజయాన్ని సాధించినట్లు తెలియజేశారు. భవన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జి.ఎస్.వి.ఆర్.కే. చౌదరి, ఫిజికల్ డైరెక్టర్ కొండల్‌రెడ్డి సానియాను అభినందిస్తూ, "మా కళాశాలకి ఇది గర్వకారణం" అని పేర్కొన్నారు. సానియా తండ్రి రహముల్లా ఖాన్ పత్తన్ (ఎక్స్%-%సర్వీస్‌మ్యాన్), తల్లి పీ. ముంతాజ్ బీబీ తమ కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, పట్టుదల, కఠోర సాధనతో స్వర్ణ పతకాన్ని సాధించగలిగిందని తెలిపారు. మంగళవారం విద్యార్థిని పఠాన్ సానియా బేగంను మల్కాజిగిరి జిహెచ్ఎంసి ఉప కమిషనర్ జాకియా సుల్తానా అభినందిస్తూ శాలువాతో సన్మానించారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ - మేరా యువ భారత్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ నవంబర్ 18**

18.11.2025



ఈరోజు సర్దార్ పటేల్ నగర్, మల్కాజిగిరిలో ఉక్కు మనిషి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న "యూనిటీ మార్చ్ - మేరా యువ భారత్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, ఆనంద్‌బాగ్ నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం, సర్దార్ పటేల్ నగర్ వరకు యూనిటీ మార్చ్ లో పాల్గొన్నారు.

భరత మాత గర్వించే బిడ్డ సర్దార్ వల్లభబాయి పటేల్. ఆయన 150 జయంతి దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాము. అనేకమంది త్యాగాల ఫలితం ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం.వారి త్యాగాలు మననం చేసుకోవడం మన కర్తవ్యం. 500 ముక్కలు చెక్కలుగా పరాయి పాలనలో మగ్గుతున్న భారతదేశాన్ని విలీనం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయి పటేల్ .

దేశభక్తిని పెంచాలి దేశమంతా కలిసి మెలిసి ఉండాలనే భావన పెరగాలని ప్రధానమంత్రి ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.. ఇందులో భాగంగా ఈరోజు మల్కాజిగిరి నియోజకవర్గంలో ఈ రన్ ను నిర్వహించడం జరిగిందని ఈటెల రాజేందర్ తెలిపారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో మహిళల చేరిక,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18:**

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరాలని ఆ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహేష్



వర్మ కోరారు, మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా నాయకురాలు పుట్ట లావణ్య యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**జనసముద్రం న్యూస్ సైదాపూర్ నవంబర్ 18**

మంగళవారం రోజున హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమవారం మోడల్ స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న 92 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంపత్ కుమార్ చేతుల మీద విద్యార్థులకు అందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను చక్కగా చదివి మంచి ఫలితాలు తీసుకురావాలని, క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని, ఈరోజు బాగా చదివిన విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకుంటాడని, విద్యార్థికి చదివే ముఖ్యమని తెలిపారు.

మధురమ్మ ట్రస్ట్ ప్రతి సంవత్సరము మా పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం అనేది కృతజ్ఞతతో అభినందించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ సెక్టార్ లో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇస్తున్నానని, పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్‌టెస్ట్‌లునిర్వహించిబహుమతులుఅందిస్తున్నానని, విద్యాపరమైనకార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందము,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బిడ్డ ఈషా సింగ్‌కు మంత్రి సీతక్క అభినందనలు



**జనసముద్రం హైదరాబాద్:**

ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కను షూటర్ ఈషా సింగ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో భారత చరిత్రలో తొలిసారిగా కాంస్య పతకం సాధించి రికార్డు సృష్టించిన ఈషాను మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. తాజాగా జరిగిన ప్రపంచ చాంపియన్ షిప్‌లో 70 దేశాల నుంచి 720 మంది అథ్లెట్లు పాల్గొనగా, ఈషా 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్, 10 మీటర్ల టీమ్ ఈవెంట్‌లలో రెండు రజత పతకాలు సాధించారు. ఆమె ప్రదర్శనపై సీతక్క ప్రశంసలు కురిపిస్తూ శాలువా కప్పి సత్కరించారు. భారత పతాకాన్ని ప్రపంచ వేదికపై ఎగురవేసిన ఈషా ప్రతిభ భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామ గ్రామానా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ల నియామకం

**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్18**



హుజూరాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉమ్మగొని నరేష్ ను ,మరియు రాంపూర్ గ్రామ అధ్యక్షునిగా ఎర్ర రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నియామకం పట్ల వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం హుజూరాబాద్ లో బలోపేతం చేయడానికి మా శాయశక్తుల కృషి చేస్తామని వారు తెలిపారు .తమ నియామకాలకు మద్దతిచ్చిన రంగాపూర్ గ్రామ అధ్యక్షుడు బండ నరేందర్ కు అలాగే హుజురాబాద్ మండల ప్రెసిడెంట్ పల్లె సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలి
## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**జనసముద్రం,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ (18)**

ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ బస్తీ దవాఖాన, అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు.

**వైద్య సేవలకు వచ్చిన రోగులతో మాట్లాడారు. ఏ ఏ పరీక్షలు చేశారు? వైద్యం పై ఆరా తీశారు.**

ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 18:**

వాహనాలను ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి లేని ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ద్వారా వాహనదారులు మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని హితవు పలికారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి, తప్పనిసరిగా వాహనదారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు ఏవి...?
## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసరి మధుకర్ రావు



**జనసముద్రం న్యూస్ హుజురాబాద్,నవంబర్ 18**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు సహా ఇతర హామీలను పూర్తిగా విస్మరించిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసరి మధుకర్ రావు తీవ్రంగా విమర్శించారు. హామీలను నెరవేర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని" ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ "ఖాళీ స్థలాలు లేక నిరుపేదలు అద్దె గృహాల్లో జీవిస్తున్నారని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రస్తుత ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. పంపిణీ చేయకపోవడంతో హుజురాబాద్ పట్టణంలో నిర్మించినఈఇళ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, పేదలకు వాటిని వెంటనే అప్పగించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ?చేయూత పథకం కింద వయోవృద్ధులకు ప్రకటించిన నెలకు రూ. 4000 పెన్షన్‌ను ఇవ్వకపోవడంతో వృద్ధుల పరిస్థితి దయనీయంగా మారిందని, అలాగే కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయలేదని తెలిపారు.

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న నెలకు రూ. 2000 ఆర్థిక సాయం అందించడం లేదని, యువ వికాసం కింద విద్యార్థులకు ఇస్తామన్న రూ.5లక్షలవిద్యభరోసాకార్డును ఇవ్వలేదని అన్నారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.

12,000 సాయం హామీని అమలు చేయలేదని, ప్రతి నిరుద్యోగికి ఇస్తామన్న నిరుద్యోగ భృతిని కూడా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మధుకర్ రావు ఎద్దేవా చేశారు.

ఈనేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసిన తర్వాతే ఎన్నికల పోరులోకి రావాలని కేసరి మధుకర్ రావు ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.

## పసి పిల్లలపైపాపం ఎవరిది:భారత్ ఆదివాసీపార్టీ




**జనసముద్రంన్యూస్,నవంబర్,తేది 18**

అల్లూరి జిల్లాచింతపల్లి ఆదివాసీ హాస్టల్లో రోజుకొక చోట ఫుడ్ పాయిజన్ అవుతున్న నేపథ్యంలో పసి పిల్లల పై పాపం ఎవరిదని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మధ్య కాలంలో గిరిజన సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ కారణంగా విద్యార్థులు హాస్పటల్లో చికిత్స పొందడం బాధకరమని,రాష్ట్రంలో కురుపాం సంఘటన తర్వాత వరుసగా రెండు,మూడు రోజులకోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం తల్లిదండ్రులతో

పాటు ఉపాధ్యాయులు, అధికారులు మిగతా వారు ఆందోళనకు గురి అవుతున్నారు.నిజానికి గిరిజన సంక్షేమ హాస్టళ్లలో గతం కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికి,ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని,ఇలాంటి సంఘటనలకు హాస్టల్ నిర్వాహకులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందని,హాస్టల్లో ఉడికి ఉడకని అన్నం, ఆహారపదార్థాలు పెట్టడం,తల్లిదండ్రులు పిల్లల మీద ప్రేమతో బయట దొరికే తినుబండరాలతో పాటు మాంసం,చేపల కూరలు లాంటివి ఇంట్లో వండి హాస్టల్లోకి తీసుకెళ్లి పెట్టడం కూడా కొన్ని సందర్భాలలో కారణం అవుతుందని,ఏది ఏమైనా చిన్న చిన్న పిల్లలు హాస్టల్లో ఇలా ఫుడ్ పాయిజన్ కారణంగానో లేక వేరే కారణంగానో హస్పటల్ కి వెళ్ళడంవల్లఅందరూఆందోళనకుగురి అవుతున్నారు, తల్లిదండ్రులు ఆలోచించాలి,హస్టల్ నిర్వాహకులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వం ప్రతి గిరిజన సంక్షేమ హాస్టళ్లలో ప్రత్యేకంగా ఒక హెల్త్ అసిస్టెంట్‌నినియమించాలని,హస్టల్‌వెల్ఫేర్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ మరియు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్స్ హాస్టల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉండగా, ఆ పని మాని వేరే పనులమీద దృష్టి పెట్టడం శోషనీయం, బాధకరంమని,భవిష్యత్తులో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,పిల్లల తల్లిదండ్రుల సమన్వయంతో హాస్టల్ నిర్వహణ బాగుండాలని ఆశా భావం వ్యక్తం చేసారు.

## భారత రాజ్యాంగం సాక్షిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీల హక్కులకై పోరాడుదాం-వాటిని కాపాడుకుందాం
## సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు






**జనసముద్రంన్యూస్, నవంబర్ 18**
**పల్నాడు జిల్లా, నర్సరావుపేట,**

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపుమేరకు.. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పై, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగిందని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏరియా పార్టీ కార్యదర్శి చక్రవరంసత్యనారాయణరాజు అన్నారు.

మంగళవారంనరసరావుపేటతహసిల్దార్‌కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల పైన మహిళ పైన దాడులు జరుగుతున్నాయని, గిరిజనులకి అందాల్సినటువంటి విద్య, వైద్యం అందటం లేదని వారు అన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో ఉన్నటువంటి మైనార్టీలకి రక్షణ లేకుండా పోయిందని, దాడులను వెంటనే నిలుపుదల చేయాలని, గిరిజన పుత్రులకు మౌలిక వసతులు కల్పించాలని, విద్య వైద్యంతో పాటు మౌలి మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాల పై ఉందని అని అన్నారు.

లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశ వ్యాప్తంగాఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు రోద్ద అంజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు యం.నాగేశ్వరావు, వెంకయ్య, కొండలు, ఏసు, జక్రం, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు నుంచి తమ భూములను రక్షించాలని తహసిల్దార్ కు రైతుల వినతి

**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, నవంబర్ 18:**

కడప -చెన్నై జాతీయ రహదారి విస్తరణ భాగంగా తమ భూములను హైవే వారు తీసుకుంటున్నారని తమ భూములను రక్షించాలని ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె గ్రామపంచాయతీలోని రామచంద్రపురం గ్రామస్తులు మంగళవారం ఒంటిమిట్ట తాసిల్దార్ దామోదర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకుడు బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో హైవే రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులు తాసిల్దార్ని కలిసి తమ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ



ఏడవ విడత భూ పంపిణీలు భాగంగా మంటపంపల్లె పంచాయతీ రామచంద్రాపురం సుమారు 40 మంది రైతులకు సర్వే నెంబర్ 24 లో సుమారు 250 ఎకరాలు భూమిని ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు గత 20 సంవత్సరాలుగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. కడప-చెన్నై జాతీయ రహదారి విస్తరణలో భాగంగా తమ భూములనుహైవేవారుస్వాధీనంచేసుకుంటున్నారన్నారు. తమ భూములకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు కూడా మంజూరు చేస్తుందన్నారు. తమ భూములకు సబ్ డివిజన్ చేయకపోవడంతోనే హైవే వారు తమ భూమి తీసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ భూములకు సబ్ డివిజన్ మంజూరు చేసి పాస్ బుక్ పాస్ పుస్తకాలను అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## చింతలపూడి మండలంలో ఎక్సైంజ్ వారు దాడులు



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 18**

ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిగూడెం నుండి చింతలపూడి కి వచ్చే దారిలో బెల్ట్ షాపుల పై దాడులు నిర్వహించగా అల్లంశెట్టి సత్యనారాయణ అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి (10) మద్యం సీసాలను స్వాధీనపరుచుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపినారు. ఈ దాడులలో ఎస్. ఐ అబ్దుల్ ఖలీల్, మరియు సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపారు.

లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామమునకు చెందిన పల్లగాని సురేష్ అనే వ్యక్తి ఎక్సైజ్ నేరములు చేయను అని లింగపాలెం తహసిల్దార్ ఎదుట బైండ్ ఓవర్ అయ్యి మరలా ఎక్సైజ్ నేరములకు పాల్పడినందున అతనికి లింగపాలెం తహసిల్దార్ వారు విదినించిన 5000 జరిమానాను చలానా రూపములో ప్రభుత్వము వారికి చెల్లించటం జరిగింది.

చింతలపూడి మండలం పరిధిలోని ప్రగడవరం గ్రామంలోని లైసెన్స్ కలిగిన మద్యం దుకాణాన్ని పరిశీలించి సంబంధిత షాపు యజమానిని ఎక్సైజ్ శాఖ నియమావళి ప్రకారం వ్యాపారం నిర్వహించాలని, అన్ని మద్యం సీసాలను " ఏ. పి. ఎక్సైజ్ సురక్షా " యాప్ ద్వారా స్కాన్ చేయాలని సూచనలు ఇచ్చినట్లుగా చింతలపూడి ఎక్సైజ్ సి. ఐ. పి. అశోక్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో పడిపూజ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,నవంబర్:18**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చెరువువీధిలో వేంచేసిఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంలో సోమవారం రాత్రి పడిపూజా కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మొదటిసారి మాల ధరించిన స్వాములుతో స్వామి వారి ఆలయం పడిపూజా కార్యక్రమంని కన్నెస్వాముల పడిపూజా అనే పేరుతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అరటిడొప్పలుతో అతీసుందరంగా శ్రీ అయ్యప్పస్వామి వారి గుడికట్టి ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న స్వాములుకి అయ్యప్ప భక్తసమాజం తరుపున వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అర్చకులును దంపతుల సమేతంగా సత్కరించారు. స్వామివారి పూజా కార్యక్రమాలు అనంతరం స్వామివారి భజన కీర్తనలు ఆలపించారు. చివరిగా కన్నేసాములుచే వెలిగించిన కర్పూరం(పడి)కొండఎక్కే వరకు స్వాములు పడితొక్కారు. అక్కడకి విచ్చేసిన స్వాములుకి, భక్తులుకి అందరికి కమిటివారు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 33వరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు నల్లమిల్లి శేషారెడ్డి జ్ఞాపకార్థం భార్య సత్యవేణి స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రి దుర్గారెడ్డి,నవంబర్:18**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 33వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు నల్లమిల్లి శేషారెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య సత్యవేణి వారి కుమారుడు సాయిశివారెడ్డి శ్రీమతి అనుషాదేవి దంపతులు

మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో



సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు. అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు.

అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు..

## ప్రత్యేక పూజ కార్యక్రమాలు లో పాల్గొన్న భక్తులు



**జనసముద్రంన్యూస్,గోపాలపట్నం,విశాఖ పట్నం,నవంబర్19,**

కార్తీక మాసం చివరి రోజులు సందర్భముగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ శివాలయాలు భక్తుల తో కిట కిట లడాయి,,నియోజకవర్గంలోని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పశ్చిమ శాసనసభ్యులు టీడీపీ నాయకులు పెత్సక్మశెట్టి గనబాబు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెహరా విద్యాసంస్థలు అధినేత బెహరా భాస్కర్ రావు ,పశ్చిమ నియోజకవర్గ యాదవ సంఘ నాయకులు పులిచెర్ల యశోద ఫణికుమార్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు,,

## గుడివాడలో ఘనంగా జరిగిన సకలమాలదారుల భిక్షా కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.18.**



గుడివాడలోని బంటుమిల్లి రోడ్ లో వేంచేసి ఉన్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో హనుమాన్ మాలాదారులకు, సాంబశివ మాలాదారులకు, అయ్యప్ప స్వామి సకల మాలాదారులకు దేవస్థానం వచ్చు భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.

కార్తీకమాసం మూడవ మంగళవారం స్వాములకు మరియు భక్తులకు బిక్ష దాతలు రాజబోయిన వీరారాజు గారి దంపతులు శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం ఈ.ఓ. యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) మరియు గురుస్వాములు కూరాకుల బాబీ, . వీరబాబు,భక్త బృందంసభ్యులు సురేష్, . రాజేంద్రప్రసాద్, పెనుగొండ ఫణికుమార్, మురళి, శ్రీను, దిలీప్ మరియు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బూత్, వార్డు కమిటీల ఏర్పాటుపై వాసుపల్లి ఆదేశాలు



**- కష్టపడే వారికి ప్రాధాన్యత కల్పించండి..**

**- దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్**

**జనసముద్రం న్యూస్,వన్ టౌన్,విశాఖపట్నం,నవంబర్19**

వైయస్సార్సీపి అధిష్టానం ఆదేశాల మేరకు వార్డు అనుబంధ,బూత్ కమిటీలు ప్రతిష్టాత్మకంగా త్వరితగతిన పూర్తి చేయాలని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ వార్డు అధ్యక్షులకు ఆదేశించారు. 39, 38,35 వార్డులలో పర్యటించి ఆయా వార్డు అధ్యక్షులతో సమావేశం అయ్యారు. 35 వ వార్డు అధ్యక్షుడు కనక రెడ్డి పూర్తిచేసిన ఆయా కమిటీ వివరాలను వాసుపల్లి గణేష్ కుమార్ కు ముందుగానే అందజేశారు. అనంతరం 39 వ వార్డు ముజుబ్ ఖాన్, 38వ వార్డు గురజాపు రవితో వారి కార్యాలయాల వద్ద కలిసి సమావేశమయ్యారు. అధిష్టానం సీరియస్ ఆదేశాలు జారీ చేసిందని, కష్టపడే వారికి కమిటీలో చోటు కల్పించి పూర్తి చేసిన నివేదికను త్వరితగతిన అందజేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశించారు. వైయస్సార్సీపి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సంస్థాగతంగా మరింత బలపడాలని, బూతు, వార్డు, అనుబంధ సంఘాల కమిటీల్లో మంచి కార్యకర్తలకు చోటు కల్పించాలని వెల్లడించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ అబ్బిరెడ్డి ఆదివిష్ణు, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, సౌత్ నాయకులు, జిల్లా నాయకులు, వార్డ్ నాయకులు, వార్డ్ అనుబంధసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## రెవెన్యూ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు : తహశీల్దార్








**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 18:-**

మదనపల్లి తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం తహసిల్దార్ మీడియాతో మాట్లాడుతూ.. బహుజన యువసేన నాయకులు పునీత్ ఆర్టిఐ సమాచారాన్ని తెలుసుకోవడానికి తన సిబ్బంది వద్దకు వచ్చాడాని తెలిపారు. తన అనుమతి లేకుండా సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడం జరిగిందన్నారు. వారించ బోయిన తన పైన కూడా పునీత్ దురుసుగా ప్రవర్తించి బయటికి వెళ్లి మరికొందరిని ప్రోగు చేసుకుని అసత్య ప్రచారాలను షేర్ చేస్తూ రెవెన్యూ కార్యాలయం తో పాటు తన సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసి విధులకు ఆటంక పరిచాడని తెలిపారు. దీంతో పునీతపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు. ఇది ఇలా ఉంటే

**రెవెన్యూ అధికారులే తమపై దురుసుగా ప్రవర్తించారు - పునీత్**

మదనపల్లె రెవెన్యూ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించలేదు. తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి సిబ్బందితో వచ్చి ఆఫీసుకు వచ్చిన బహుజన యువసేన నాయకులతో దురుసుగా ప్రవర్తించారని పునీత్ తెలిపారు.

మంగళవారం పునీత్ మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టీఐ సమాచారాన్ని తెలుసుకోవడానికి వచ్చిన తమతో అనుచితంగా సిబ్బంది ప్రవర్తించా రన్నారు. విధినిర్వహణలో నిర్లక్ష్యంగా ప్రవర్తించడంతో తాముకూడా1టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశామని తెలిపారు.

## ఆర్యవైశ్యులు అంటేనే ఆర్థిక శాస్త్రవేత్తలు.

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ,నవంబర్ 18**

**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ఆర్యవైశ్యులుఅంటేనేఆర్థిక శాస్త్రవేత్తలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. హర్ష వనం ఆవరణలో మంగళవారం ద్వారకాతిరుమల పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉసిరి చెట్టు దగ్గర దామోదర పూజను నిర్వహించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేని ,జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగార్ల సువర్ణ రాజు పట్టణ ఆర్యవైశ్య సభ్యులు , రత్నాజీ దుశ్యాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు .

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు ద్వారకా తిరుమల అంటే చాలా ఇష్టం ఎందుకంటే నా తొలి అడుగు ద్వారకాతిరుమల్లోనే మొదలయ్యింది. ఈ సమాజంలో భారతీయ సమాజంలో ఆర్యవైశ్యుల కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే వీరు ఆర్థిక శాస్త్రవేత్తలు వీరు ఆర్థిక రంగాన్ని నడిపినంత పవర్ ఫుల్ గా ఈ ప్రపంచంలో ఎవ్వరు నడిపించలేరని అది మీ గొప్పతనమన్నారు.

ఆర్యవైశ్యులందరినీ అభినందించారు. అనంతరం ఆర్యవైశ్యుల్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో ఆర్యవైశ్యుల ముందు ఉంటారని, సామాజిక స్పృహ, సహాయం





చేసే గుణం వారిలో ఎక్కువగా ఉంటుందని సువర్ణ రాజు తెలిపారు.

సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో హిందువులు అన్ని ఆచారాలను కచ్చితంగా పాటిస్తారని, అందులో ఆర్యవైశ్యులు ముందుంటారన్నారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

మహిళలకు విద్యార్థులకు వేరువేరు విభాగాల్లో సాంస్కృతిక అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రత్యేకంగా లక్కీ డ్రిప్ ఆకర్షణీయంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు ఇమ్మడి సదానందం శ్రీనివాస్, కార్యదర్శి కారుమూరి కృష్ణ చైతన్య, కోశాధికారి నల్లమిల్లి కృష్ణ ప్రసాద్, ఆర్యవైశ్య పట్టణ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వర రావు,దేవరపల్లి వీరస్వామి చౌదరి , సొసైటీ చైర్మన్ లు పోలిన శ్రీనివాసరావు , బొబ్బ రాము,అద్దంకి శేఖర్ , మాసిరెడ్డి హరిబాబు , అక్కిశెట్టి సుధాకర్ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత , నియోజకవర్గ వాణిజ్య విభాగం సేల్ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ,మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ , మండల వాణిజ్య సేల్ విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్ ,మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాలరావు జనసేన పార్టీ సీనియర్ నాయకులు తరగల్ల శ్రీనివాసరావు, గ్రామపార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ , గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోట అంజిబాబు , గ్రామ బిజెపి పార్టీ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు,మండలకూటమినాయకులుపాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ - మాదకద్రవ్య దుర్వినియోగాన్ని నిరోధించాలి






**జనసముద్రం న్యూస్,నవంబర్19**

**జ్ఞానపురం, విశాఖపట్నం, :**

నషా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా, విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలఎన్ఎస్ఎస్ యూనిట్ ఈరోజు మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీని నిర్వహించింది, దీనికి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి నాయకత్వం వహించారు. ప్లకార్డులు పట్టుకున్న విద్యార్థులు మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క పరిణామాలపై నినాదాలు చేశారు. వక్తృత్వం మరియు పోస్టర్ పెయింటింగ్ వంటి పోటీలు నిర్వహించారు.

విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేసారు.

తరువాత వారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు, అక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ. ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, ఐ ఎ ఎస్, నార్కోటిక్ డ్రగ్స్ డిప్యూటీ డైరెక్టర్ కె. రాజా భాను, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మరియు వారి పరిసరాల్లో ఏదైనా మాదకద్రవ్య దుర్వినియోగాన్ని నివేదించాలని కోరారు. మాదకద్రవ్య వినియోగం తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలకు దారితీస్తుందని వారు చెప్పారు.

దీనిని ఎదుర్కోవడానికి, సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ 15 ఆగస్టు 2020న నాషా ముక్త్ భారత్ అభియాన్ ను ప్రారంభించింది. నివారణ, అంచనా, చికిత్స, పునరావాసం, అనంతర సంరక్షణ, ప్రజా సమాచార వ్యాప్తి మరియు సమాజ అవగాహన కార్యక్రమాలను ఇది సమన్వయం చేస్తుంది. తరువాత వారు మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. సమాజ సేవ ద్వారా ప్రజలలో మార్పు తీసుకురావడానికిమరియుమాదకద్రవ్యాలదుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి విద్యార్థులు చేస్తున్న నిబద్ధతనుప్రిన్సిపాల్డాక్టర్సిస్టర్షైజీఅభినందించారు.



## 8వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా "పర్యావరణ పరిరక్షణ" పై క్విజ్ పోటీలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 18**

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై చిత్రలేఖన పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు మాచర్ల గ్రంథాలయ అధికారి ఎం మెర్సీ తెలిపారు. ఈ సందర్భంగా పాఠకులను ఉద్దేశించి మెర్సీ మాట్లాడుతూ... గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా దీర్ఘకాలంగా ధరావతు దారుల వద్ద నుండి తిరిగి రాని పుస్తకాలు ఈనెల 20వ తేదీలోపు తీసుకువస్తే అపరాధ రుసుము లేకుండా తీసుకుంటామన్నారు. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో ఆదర్శ్ పబ్లిక్ స్కూల్, సెయింట్ ఆన్స్ గర్ల్స్ హైస్కూల్, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జడ్.పి.గర్ల్స్ హైస్కూల్ ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినీ విద్యార్దినులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు 20వ తేదీన జరగనున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపువేడుకలలోబహుమతులుఅందజేయనున్నట్లు మెర్సీ తెలిపారు.

## దిన్నె పాడు గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 18**

లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శివ నారాయణ అధ్యక్షతన గ్రామ రైతులందరికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కృత్రిమ ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులు వాడాలని ప్రతిసారి ఒకే పంట కాకుండా పంట మార్పిడి అవలంబించాలని శివ నారాయణ తెలిపారు

రైతులందరూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీని ఉపయోగించుకుని విత్తనాలను, డ్రిప్పులు స్ప్రింకర్లు తెచ్చుకుని పంటలు పండించుకోవాలని నీటి ఎద్దటికి తట్టుకునే పంటలను ఎక్కువగా పండించుకోవాలని నీరు రు తక్కువగా ఉన్న రైతులు బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడి రాబట్టచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎ ఓ ఎం అనంత్ బాబు మరియు మండల వ్యవసాయ అధికారి జి రాజకుమారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, కేరోలిన్ మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది పావని వి ఎహ్ ఓ, మాబ్జాన్ ఎం పి ఈ ఓ దీన్నేపాడు టిడిపి గ్రామ అధ్యక్షులు దీన్నేపాటి ఓబులేష్ ఉపాధ్యక్షులు సీల్ రాజు బూత్ కన్వీనర్ సంజీవరాజు గంగరాజు రౌతురాజా టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి చెరువుకు నీరు ఇస్తానన్న ఎన్నికల హామీని నెరవేర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

### టిడిపి నాయకులతో కలిసి దొరి చెరువుకు జల హారతి ఇచ్చిన మంత్రి





**జనసముద్రం న్యూస్ నవంబర్ 18**

లక్కిరెడ్డిపల్లి మండలంలోని చింతకుంటవాళ్ళ పల్లె, పెద్దూరుకు ప్రధాన నీటి వనరైన దొరి చెరువుకు మరియు లక్కిరెడ్డిపల్లి మండలం లో ఉన్న ప్రతి చెరువుకు వెలిగల్లు నీటితో నింపుతానని 2024 ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలం లో ఉన్న రైతులు, టిడిపి నాయకులతో కలిసి జల హారతి ఇచ్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..

ఇచ్చిన మాట నెరవేర్చినందుకు గ్రామస్తులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా నీటితో కళకళలాడుతున్న చెరువులు,వాటర్ షెడ్ చెక్ డాములు.. వెలుగల్లు నీరు రావడంతో రైతుల ఆనందాన్ని చూసి సంతోషంగా ఉందని తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి దంపతులు





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 18**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామం లో కార్తీకమాసం చివరి రోజైన సోమవారం టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు, బత్తుల నాగరాజు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవ కార్యక్రమం లో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆయన సతీమణి శోభారాణి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పరిసర గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప మాల, శివమాల, భవానీ మాల ధరించిన స్వాములు వచ్చి స్వామి వారిని ఆటపాటలతో , భజనలతో అలరించారు.

ఈ సందర్భంగా బత్తుల అంకమరావు, నాగరాజు స్వామి గురుస్వాములతో కలిసి అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ మహోత్సవ కార్యక్రమం లో భాగంగా వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. చివరగా రాత్రి 11గం.ల సమయంలో అగ్నిగుండం కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించారు.

## విద్యుత్ వీధి దీపాలను వెలిగించండి మహాప్రభో





**- పాముల నుండి రక్షణ కల్పించండి**
**- పాపిరెడ్డి పల్లె గ్రామస్తులు వేడుకోలు**

**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ నవంబర్ 18**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంఓబులవారిపల్లిమండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె ఎక్కంటి ప్రతాపు నివాసముంటున్న చాకలి వీధి, గాండ్ల రత్తమ్మ నివాసం ఉంటున్న సింగమాల వీధి, నందవరం పుష్పమ్మ ఉన్న మెయిన్ వీధి, మారమ్మ దేవాలయం వీధి, మూరి వెంకట్ రెడ్డి వీధి, చల్లా, నారాయణరెడ్డి, పోత్తపి.

రాజమ్మ వీధి, విశ్రాంత విలేజ్ రెవెన్యూ అధికారి ముక్కాచంగల్ మనోహర్ రెడ్డి వీధి, విద్యుత్తు దీపాలు వెలగకపోవడం, వర్షాలకు పాములు సంచరించడంతో మహిళలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు సంబంధిత అధికారులు విద్యుత్ దీపాలు వెలిగించాలని గ్రామములోని మహిళలు ఆందోళనకు గురి అవుతూ వాపోతున్నారు.

## పిల్లలు భార్య మృతి తట్టుకోలేక భర్త ఆత్మహత్య..!

### గర్భిణీ కడుపులో ఉన్న కవలలు మృతి చికిత్స పొందుతూ తల్లి మృతి తట్టుకోలేక భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం:వికటించిన ఐవీఎఫ్

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 18, జనసముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన ముత్యాల విజయ్ భార్య శ్రావ్య విషాదం:- కట్టుకున్న భార్య, త్వరలో బయటకు రావాల్సిన కవల పిల్లలు ఇద్దరు ఇక లేరన్న వార్తను భర్త తట్టుకోలేకపోయాడు.

దీంతో ఆత్మహత్య చేసుకున్న విషాదకరమైన ఘటన శంషాబాద్‌లో చోటుచేసుకుంది.ఆర్జీఐఏ ఇన్‌స్పెక్టర్ కె.బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం... రైల్వే కోడూర్ చెందిన వ్యక్తి బెంగళూరు లో పనిచేసి ముత్యాల విజయ్ (40), అతని భార్య శ్రావ్య (35) ఏడాదిన్నర కిందట శంషాబాద్‌కు వచ్చారు.

విజయ్ ఎయిర్‌పోర్టులో జాబ్ చేస్తున్నాడు. వారి ప్రేమ ఫలించి, కడుపు పండింది. ఐవీఎఫ్ చికిత్సతో శ్రావ్య గర్భం దాల్చడం, అందులోనూ కవలలు పెరుగుతున్నారని తెలియడం ఆ దంపతులకు జీవితంలో మరువలేని సంతోషాన్ని ఇచ్చింది.

అల్లరి చేసే తమ కవలల కోసం వేసిన ప్రణాళికలు, కన్నకలలుఅన్నీశ్రావ్యకడుపుతోపాటుపెరుగుతున్నాయి . ఇప్పుడు ఎనిమిది నెలలు. ఆ దంపతుల ఆనందం



ఆకాశాన్ని తాకింది.

ప్రస్తుతం ఆమె ఎనిమిది నెలల గర్భిణి.శ్రావ్యకు కడుపులో నొప్పి అయితే ఆ ఆనందం ఎంతో కాలం నిలవలేదు.

2025 నవంబర్16న రాత్రి, శ్రావ్యకు కడుపులో నొప్పి మొదలైంది. వెంటనే ఆమెను అత్తాపూర్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వారికి ఎదురైన నిజం ఆ దంపతులకు పెద్ద పిడుగుపాటు.! కవలలు గర్భంలోనే మృతి చెందారు.

ఆ షాక్ తట్టుకోలేక శ్రావ్య స్పృహ కోల్పోయింది. మెరుగైన వైద్యం కోసం ఆమెను గుడిమల్కాపూర్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినా ఫలితం దక్కలేదు. చికిత్స పొందుతూ.. నిండు జీవితం ఆరంభించాల్సిన ఆ తల్లి కూడా లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. ఆసుపత్రి నుండి శవం రూపంలో వచ్చిన భార్య, కలలు మాత్రమే మిగిల్చిన కవలలు... ఈ తీరని బాధను ముత్యాల విజయ్ తట్టుకోలేకపోయారు.

తన జీవితాన్ని ప్రేమించిన తన భార్య లేకుండా, తన కలల కవలలు లేకుండా ముందుకు సాగడం ఆయనకు అసాధ్యమనిపించింది.

సోమవారం తెల్లవారుజామున శంషాబాద్‌లోని తమ ఇంట్లోనే ఉరేసుకుని ఆ భర్త కూడా తనువు చాలించారు.

కొన్ని రోజులు, కొన్ని గంటల తేడాతో... ఆనందాన్ని పంచుకోవడానికి సిద్ధంగా ఉన్న నాలుగు ప్రాణాలు అకస్మాత్తుగా ఆగిపోయాయి. నిన్నటి వరకు ఆనందంతో ఉండిన ఆ ఇల్లు నేడు శోకసంద్రమైంది. ఈ విషాద ఘటన వారి కుటుంబాన్ని, బంధువులను తీవ్రంగా కలిచివేసింది.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

**కుందుర్పి, నవంబర్ 18, జనసముద్రం న్యూస్:**

గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రదాన ఉపాధ్యాయులు, పరాసన్ , ఉపాధ్యాయులు పి, రాదా కృష్ణమ రాజు,జె, క్రిష్ణమూర్తి లు అన్నారు. మంగళవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక మండల పరిషత్ పాఠశాలలో మెయిన్,లో నాలంగు,ఐదు, తరగతి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రంలేఖన , పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతక నైపుణ్యాన్ని వెలికి తీయడమే శిబిరం లక్ష్యం అన్నారు.

గ్రంథాలయాలను సందర్శించి పఠణం చేసే పాఠకులకు విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు దోహద పడతాయని కుందుర్పి ఆ శాఖగ్రంథాలయశిబిరంచేపట్టినముగింపుకార్యక్రమం ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు., విద్యార్థులను, యువతను మేధావులను సమీకరించి సాహిత్యం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం గ్రంథాలయం అందించి విజ్ఞానం భాండాగారాలుగా

వీరిజల్లుతున్నాయన్నారు . గ్రంథాలయంలో సాహిత్య సాంస్కృతిక చరిత్ర, శాస్త్రీయ విజ్ఞానం పుస్తకాలను అభ్యమవుతున్నాయని, వాటిని ప్రతి ఒక్కరు చదివి గత వర్తమాన్ని భవిష్యత్తును సమ న్యాయంచేసుకోవాల్సినఆవశ్యకతఎంతైనాఉందన్నారు .శాస్త్రీయఅధ్యయనం చేయటానికి గ్రంథాలయాలను దేవాలయాలుగా భావించి విద్యార్థులు విజ్ఞానాన్ని ప పెంపొందించుకులని సూచించారు. పుస్తకాలు అధ్యయనం చేయడం ద్వారా మానవ జీవితంలో వ్యక్తి వికాసం పొందిన వారు అనేకమంది ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని పుస్తకాల చదవాలని కోరారు. కాంపిటీటివ్ పరీక్షలకు పోటీ పడడానికి



గ్రంథాలయాలు నిరుద్యోగులకు యువతకు విరివిగా వినియోగించుకోవాలని కోరారు శిక్షణ శిబిరం విద్యార్థుల చాలా చక్కగా దోహద పడిందని వారిలో నైపుణ్యాన్ని వెలికి తీయుట ప్రకృతి పోటీలు డ్రాయింగ్‌పోటీలుపద్యాలపాడడంరాయడంచేపట్టారు . తద్వారా డ్రాయింగ్ పోటీలు ప్రథమ ద్వితీయ ,తృతీయ , చతుర్థ బహుమతులు పొందారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లైబ్రరీ అధికారి భాస్కర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయకూడదని కోటి సంతకాల సేకరణ-ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 18:**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయకూడదనికోటిసంతకాలసేకరణ నిర్వహిస్తున్నట్లు రాజంపేటఎమ్మెల్యేఆకేపాటిఅమర్నాథరెడ్డివెల్లడించారు ఒంటిమిట్ట మండలంలో మంగళవారంరచ్చబండ కార్యక్రమం సాలాబాద్ ఆర్.బి.కె సాలాబాద్, రాచపల్లి, రాచగుడి పల్లి,సీతాపురం, పంచాయితీల లలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేట్ పరంచేయాలనివ్యూహరచనచేయడంశోచనీయమన్నారు రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ చెయ్యకూడదు అని నినాదంతో కోటిసంతకాలకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఒంటిమిట్ట వైయస్సార్ సిపి మండల కన్వీనర్ శివ రెడ్డి , జడ్పీ సుబ్బారెడ్డి ,వైస్ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి అన్నమయ్య జిల్లా బూత్ కమిటి అధ్యక్షులు నడివది సుధాకర్ ,గురు మోహన్ , ఎంపీటీసీ శ్రీను, గంగి రెడ్డి పొట్టి క్రిష్ణ రెడ్డి ,నిరంజన్ రెడ్డి వైయస్సార్సీపి ఒంటిమిట్ట మండల మరియు గ్రామ పంచాయతీ నాయకులు పాల్గొన్నారు

## లక్కిరెడ్డి పల్లెలో ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 18**

లక్కిరెడ్డిపల్లి మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు చక్రా నాయక్ , వెంకటసుబ్బయ్య మండల విద్యాశాఖ అధికారి-1 మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రంథాలయం రాయచోటి రోడ్డు చర్చి ఎదురు గా ఉన్న వీధిలో ఉందని అందులో పుస్తకాలు క్రీడా సామాగ్రిని ఉపయోగించుకోవాలని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలిసేలా అవగాహన కల్పించాలని తెలియజేశారు, మండల విద్యాశాఖ అధికారి- 2 మాట్లాడుతూ గొప్ప గొప్ప స్థాయిలలో ఉన్న కలెక్టర్,ఎస్పీ లాంటి వారు కూడా గ్రంథాలయాలను చక్కగా ఉపయోగించుకున్నారని, గ్రంథాలయాలు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి 11 గంటల వరకు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడును కావున విద్యార్థులందరూ



ఆదివారం తప్పక గ్రంథాలయాలను సందర్శించి అందలివిషయాలనుతెలుసుకోవలసినదిగాసూచించడం అయినది.

14/11/2025 నుండి 20/11/2025 వరకు జరిగే వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది అనంతరం మిఠాయిలు పంచడం జరిగినది.



ఈ కార్యక్రమంలో పాఠశాల బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయులురమేష్, బీసీ నాయకుడు విజయభాస్కర్ రెడ్డి విజిలెన్స్ మంటారింగ్ మెంబెర్ రాజశేఖర్ప్రధానఉపాధ్యారాలుఏఅమరావతి,ఉపాధ్యాయులు వేమిరెడ్డి సుబ్బారెడ్డి, సువర్ణముకి, రోజమ్మ,విద్య కమిటీ మెంబర్ చంద్రకళ, సిఆర్పి రామ్ మోహన్, ఐ ఆర్ టి రామ్మోహన్,లైబ్రరీ హెల్పర్ గౌస్ ముదిన్ మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వైభవంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన.





**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా నవంబర్ 18 ద్వారకాతిరుమల.**

కార్తీకమాసం మహన్యాస పూర్వక ఏకాదశి సందర్భంగా ద్వారకాతిరుమల క్షేత్ర పాలకుడైన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామికి మంగళవారం ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం పంచామృతాలతో ,డ్రై ఫ్రూట్స్ ,ఫ్రూట్స్ తో స్వామివారికి అభిషేకాలు చేశారు.

మధ్యాహ్నంస్వామివారికిలక్షబిల్వార్చననిర్వహించారు.

ముందుగా ఆలయాన్ని మామిడి తోరణాలు, అరటి బాదులు,పచ్చి పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రి స్వామివారికి విశేషాలంకరణ, మండపంలో వివిధ రంగుల దీపాలతో జ్యోతిర్లింగార్చన చేశారు.

# మదనపల్లి తహసీల్దార్ కిషోర్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు - తక్షణ చర్యలు తీసుకోవాలి!

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్, 18:**
మదనపల్లి మండల తహసీల్దార్ కిషోర్ రెడ్డి ప్రజలతో అత్యంత దురుసుగా, అగౌరవంగా ప్రవర్తిస్తున్న తీరుపై బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కేవలం దురుసు ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, తహసీల్దార్ కిషోర్ రెడ్డిపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు పునీత్ కుమార్ వెల్లడించారు.

**ఘటన వివరాలు & ఫిర్యాదు:**
మదనపల్లి తహసీల్దార్ కిషోర్ రెడ్డి కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలు, రైతులు మరియు దరఖాస్తుదారులతో ఎప్పుడూ అహంకారంతో, అమానుషంగా వ్యవహరిస్తున్నారని అనేక ఫిర్యాదులు వస్తున్నాయి.
తాజాగా, జయకుమార్ అనే వ్యక్తి తాను దాఖలు చేసిన ఆర్. టి. ఐ (సమాచార హక్కు చట్టం) నివేదిక గురించి అడగడానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు.
దీనికి స్పందించిన తహసీల్దార్ కిషోర్ రెడ్డి, జయకుమార్‌తో అత్యంత అసభ్యంగా మాట్లాడి, నివేదిక ఇవ్వకుండా కోపంతో కార్యాలయం నుంచి



బయటికి వెళ్లిపోవాలని కేకలు వేశారు.
బాధితుడు జయకుమార్ ఈ విషయాన్ని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ దృష్టికి తీసుకురావడంతో, పునీత్ కుమార్ మరియు యువసేన ప్రతినిధులు తహసీల్దార్‌ను వివరణ అడగడానికి కార్యాలయానికి వెళ్లారు.
అయితే, తహసీల్దార్ కిషోర్ రెడ్డి తమ తీరు మార్చుకోకుండా, అధ్యక్షుడు పునీత్ కుమార్‌తో కూడా చాలా దురుసుగా, నిర్లక్ష్యంగా మాట్లాడారు. అంతేకాకుండా, వారిని వెంటనే కార్యాలయం నుంచి బయటికి వెళ్లిపోవాలని ఆదేశించారు.
తహసీల్దార్ కిషోర్ రెడ్డి కేవలం వీరితోనే కాకుండా, కార్యాలయానికి వచ్చే ప్రతి సామాన్య ప్రజలతోనూ ఇలాగే అమర్యాదగా ప్రవర్తిస్తున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయి.
ఈ నేపథ్యంలో, ప్రభుత్వ అధికారి ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించి, ప్రజా ప్రతినిధులను కూడా అవమానించినందుకు గాను, బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ కుమార్ మరియు బాధితుడు జయకుమార్ కలిసి మదనపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో తహసీల్దార్ కిషోర్ రెడ్డిపై ఫితహసీల్దార్ కిషోర్ రెడ్డిపై దాఖలైన ఈ ఫిర్యాదును సీరియస్‌గా తీసుకొని, ఉన్నతాధికారులు మరియు పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పునీత్ కుమార్ డిమాండ్ చేశారు.
పునీత్ కుమార్ మాట్లాడుతూ: "ప్రభుత్వ అధికారి అహంకారంతో ప్రజాసేవను అడ్డుకోవడం, ప్రజలను అవమానించడం చట్టరీత్యా నేరం. పోలీసులు మా ఫిర్యాదుపై తక్షణమే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి, తహసీల్దార్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో, బహుజన యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకుంటాము" అని హెచ్చరించారు.

# డయాలసిస్ పేషెంట్ విడగొట్టు ఉత్తన్నను పరామర్శించిన మంత్రి మండిపల్లి.



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 18**
లక్కిరెడ్డిపల్లె మండలంలోని అప్పకొండయ్య గారిపల్లె లో ఉండే టిడిపి కార్యకర్త విడగొట్టు ఉత్తన్న కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి ఆయనకుఆయనకు ధైర్యాన్ని చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఉత్తన్నకు మెరుగైన వైద్య సహాయం చేయాలని ఫోను ద్వారా వైద్యులకు తెలిపిన మంత్రి..
ఈ కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రతి ఉన్నత పాఠశాలలో ఆధార్ క్యాంపును నిర్వహించాలి :నల్లపల్లి .

## -విద్యార్థులు ఆదార్ సమస్య పరిష్కారం అయ్యేదాకా క్యాంపు చేపట్టాలి.



**కుందుర్పి, నవంబర్ 18, జన సముద్రం న్యూస్:**
రాష్ట్రంలో విద్యార్థులకు ఆధార్ అప్డేట్ కోసం ఈనెల 15 నుండి 26 వరకు పాఠశాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులును నిర్వహించడం హర్షనీయం అని, ఏపీ ,ఎంప్లాయిస్ అసోసియేషన్ ,రాష్ట్ర అధ్యక్షులు, నల్లపల్లి, విజయభాస్కర్ తెలిపారు. సోమవారం ఆయన కుందుర్పిలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది విద్యార్థుల ఆధార్లో మార్పులు చేయాల్సి ఉందని అన్నారు. తప్పులు లక్ష మందికి ఆఫర్ నంబర్ జనరేట్ కావడం లేదని చెప్పారు. ఆ ప్రత్యేక క్యాంపులో వల్ల పాఠశాల రికార్డు యు డైస్ లో విద్యార్థుల వివరాలు మార్పులు చేయాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు, ఈ క్యాంపులను 11 రోజులు కాకుండా విద్యార్థులు సమస్య పరిష్కారం అయ్యే వరకు కొనసాగిస్తే మరింత ప్రయోజనం చేకూర్తుందని ఆయన సూచించారు

# లక్కిరెడ్డిపల్లె హాస్పిటల్ రోడ్డుకు భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి

**లక్కీరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 18**
లక్కిరెడ్డిపల్లి మండలలో గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డుకు భూమి పూజ చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభించారు మంత్రి మండిపల్లి మాట్లాడుతూ
రామాపురం లక్కిరెడ్డిపల్లె ప్రధాన రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు సి సి రోడ్ నిర్మాణ వ్యయం: రూ. 10 లక్షలు
ప్రజలకు రాకపోకలు సులభం చేయడం, అత్యవసర వైద్య సేవలకు వేగవంతమైన రవాణా అందించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. అని ఆయన తెలియజేశారు అలాగే లక్కిరెడ్డిపల్లి పి.ఎచ్. సి కి చుట్టూ గోడ నిర్మాణ వ్యయం: రూ. 5 లక్షలు
ఆరోగ్య కేంద్రం భద్రత, శుభ్రత, భవిష్యత్ విస్తరణ





దృష్ట్యా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు , గ్రామాల అభివృద్ధి, రహదారి సదుపాయాల మెరుగుదల, ఆరోగ్య సేవల బలోపేతంప్రభుత్వం ప్రధాన లక్ష్యాలుగా కొనసాగిస్తున్నదని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో అమలు చేస్తామని కూడా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నిత్యవసర సరుకులు కూరగాయలు పాలు పెరుగు అందించండి

## కార్తిక మాసంలో దాతలకు గొప్ప అవకాశం






**ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 18**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం 2011 సంవత్సరము నుండి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం కొనసాగిస్తూ ఎలాంటి ప్రభుత్వం పెన్షన్కు నోచుకోని వృద్ధులు దివ్యాంగులు బాల బాలికలు ఆకలి తీరుస్తూ అక్కున చేర్చుకుంటూ ఎంతోమంది
ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు అందిస్తూ పేద కుటుంబాలలో మహిళల వివాహానికి నిత్యవసర సరుకులు నగదు అందిస్తూ పేద కుటుంబాలలో కుటుంబ పెద్దలు కోల్పోతే ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తూ ఎంతోమంది పేదలకు అండగా నిలుస్తూ కులం మతం బేధం డబ్బు సంబంధం లేకుండా ఇలాంటి రూపాయి నగదు ఆశించకుండా శాశ్వత నిత్య అన్నదానం కొనసాగిస్తూ ఎన్నో పేద కుటుంబాలకు ప్రత్యక్ష దైవ స్వరూపం అన్నపూర్ణేశ్వరి దేవి కొలువై ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం స్వయంగా సందర్శించండి నిత్యవసర సరుకులు కూరగాయలు పాలు పెరుగు అందించి కార్తీకమాసం నందు సంపూర్ణ పుణ్యం పొందగలరని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా కోరారు

# మరణించిన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 18**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 8వ వార్డు రూప్ లైన్ కాలనీ లో మంగళవారం చెంబేటీ కాసు మల్లి అనారోగ్యంతో మరణించడం జరిగింది.
ఈ విషయాన్ని తెలుసుకుని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాలు మేరకు మద్దిగపు వెంకట్రామిరెడ్డి , మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి (బుల్లి రెడ్డి), దుర్గెంపూడి శశి భూషణ్ రెడ్డి, చిన్న బుల్లి రెడ్డి ఆయన భౌతికదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి మట్టి ఖర్చులు నిమిత్తం ?10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.. మీకు ఏ కష్టం వచ్చిన తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుందని వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానికులు భాగం హనుమంతు, చల్లా రాజా రత్నం, జనసేన పార్టీ శ్రీహరి కంచర్ల ఏడుకొండలు పాల్గొన్నారు.

# ఈనెల 19తేదీ నుండి 23వ తేదీ వరకు జరుగనున్న కారంపూడి తిరునాళ్ళ మహోత్సవం : కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 18**
పల్నాటి వీరుల నాగరికతను తెలియజేస్తూ పల్నాటి యుద్ధం, వీరుల ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ 19-11-2025 నుండి 23-11-2025 వరకు తిరునాళ్ళ మహోత్సవం జరుగుతుంది. ఈ తిరునాళ్ళ మహోత్సవంలో ముఖ్య అతిథులు గా మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటున్నారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు.



# అజయ్ కి నలంద స్కూల్ విద్యార్థులు రూ.5124/- ఆర్థిక సహాయం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 18**
లక్కిరెడ్డిపల్లి లో నిరుపేద కుటుంబమైన అజయ్ అనే యువకుడు రోడ్డు దాటే క్రమంలో బైక్ ఢీకొని హాస్పిటల్లో బెడ్ మీద కదలలేని పరిస్థితిలో ఉన్నాడు అని తెలిసి నలంద స్కూల్ విద్యార్థులు చేయి చేయి కలిపి రూ .5124/- జమ చేసి అందజేసినారు. అజయ్ త్వరగా కోలుకోవాలని విద్యార్థులంతా ఆశిస్తున్నారు...
అజయ్ తల్లిదండ్రులు నలంద స్కూల్ విద్యార్థులకు మరియు యాజమాన్యానికి వారి కుటుంబము ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేసినారు

# గ్రంథాలయ వారోత్సవాలు.

## వ్యాచారచన, క్విజ్, పోటీలు నిర్వహించారు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 18 ద్వారకాతిరుమల**
ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా ఐదవ రోజు మంగళవారం ఉదయం వ్యాసరచన పోటీలు నిర్వహించారు.
అనంతరం ఆరు, ఏడు తరగతులకు గ్రంథాలయాల ఉపయోగం గురించి మరియు 8, 9, 10 తరగతులకు తుఫాన్ ల వల్ల కలిగే నష్టాల గురించి వ్యాచారచన పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోటీలలో జడ్.పి.హెచ్.స్కూల్, సంస్కృత ఉన్నత పాఠశాల, శ్రీనివాస స్కూల్, సెయింట్ జేవియర్ స్కూల్,గురుకుల పాఠశాల విద్యార్థులు, ఈ కార్యక్రమంలో సెయింట్ జెవియర్ స్కూల్ మాస్టర్ బి.ఏసురత్నం, నాగరాజు , సంస్కృత ఉన్నత పాఠశాల టీచర్ సుధాకర్ ,గ్రంథాలయ అధికారి యన్.సి.హెచ్. రామకృష్ణ. విద్యార్థులు. పాఠకులు తదితరులున్నారు.






# రైతులకు వ్యాపారులకు ఉపయోగకరంగా లక్కిరెడ్డిపల్లి జీవాల సంత





**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ నవంబర్ 18**
లక్కిరెడ్డిపల్లె మండలం లో నూతనంగా ఏర్పాటైన జీవాల సంత వ్యాపారులకు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వ్యాపారులు అంటున్నారు రైతులు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎస్ ఎండి షఫీ నాయక్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మార్కెట్ యార్డ్ అభివృద్ధి కి ఆయన కృషి అభినందనీయమని తెలిపారు.
ప్రతి మంగళవారం సంతకు వచ్చేటటువంటి రైతులకు వ్యాపారులకు 500 నుండి 700 మందికి ఉదయాన్నే అల్పాహారాన్ని అందించడం ఆయన సేవ నిరతికి నిదర్శనమని కొనియాడారు
ఈ కార్యక్రమంలో చైర్మన్ షఫీ నాయక్, జొన్నల శ్రీనివాసులు నారే వీరభద్ర నాయుడు, మహమ్మద్, రిజ్వాన్, సుంకర వెంకటరమణ, జానకి ఆంజనేయులు, రమణ, పవన్ మార్కెట్ యార్డ్ సిబ్బంది రైతులు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram